స్థాపితము 1925 రిజిష్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

నంపుటి: 14 సంచిక: 147 :: హైదరాబాద్, మంగళవారము 6 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

నగర కార్పొరేషన్ ద్వారా ఇనుము ఉక్కు, సిమెంటు పంపిణీ ప్రతిపాదన

హైదరాబాద్, జూన్ 5: నగరంలో భవన నిర్మాణాల ప్లానులు ఆమోదింప బడినవారికి సులువుగా సప్లయి చేయడానికు అనువుగా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇనుము, ఉక్కు, సిమెంటు మను కారీయెత్తున్ అయించే అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా మేయర్ శ్రీ దేసాయ్ నేడు ముఖ్యమంత్రిని కోరారు ప్రస్తుతం ఈభవన నిర్మాణావసర వస్తువులన్నీ కంట్రోల్డు వస్తువుల డైరెక్టరు అధీనంలో ఉన్నాయి. వీటిని పొందడానికి పౌరులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

బెర్లిన్ సమస్యపై కెన్నడీ మాక్మిలన్ ప్రకటన

లండన్, జూన్ 5

అమెరికా అధ్యక్షుడు కెన్నడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్లు యీవేళ 3 గంటల పాటు ఏకాంతంగా చర్చలు జరుపుకున్న అనంతరం వెలువరించిన సంయుక్త ప్రకటనలో బెర్లిన్ వ్యవహారంలో మిత్ర రాజ్యాల హక్కులు బాధ్యతల నిర్వహణావసరం పట్ల ఇరువురి పూర్తి ఏకాభిప్రాయాన్ని తెలియజేశారు. నియమాన్ చర్చల పర్యవసానముగా తటస్థ స్వతంత్ర లావోస్ అవతరణకు తెనీవా చర్చలు సఫలం కాగల పని కూడా వీరాశించారు.

బెంగాలీ భాషాందోళన కర్తల డిమాండుకు శ్రీశాస్త్రి వైముఖ్యం

రాజ్యాంగాన్ని సవరించిఅయినా మద్యనిషేధాన్ని తొలగించాలట

రాష్ట్ర గీతపారిశ్రామిక మహాసభ తీర్మానం: మద్యనిషేధాన్ని సఫలం చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని ముఖ్య మంత్రి ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 5

అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించిఅయినా సరే, మద్యనిషేధాన్ని తొలగించి వేయాలని భారత ప్రభుత్వాన్నీ, తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశ పెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరుతూ నేడు ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక మహాసభ తీర్మానించింది.

మహాసభను ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రభుత్వం మద్యనిషేధ నిర్ణయానికి కట్టుబడఉందనీ ఒకవేళ మద్య నిషేధం విఫల మయిందనుకొంటే దాన్ని అమలు పరచాల్సిన బాధ్యత ప్రజలపై ఉందనీ అన్నారు.

ప్రజాపరిగ్రహణలో నేడు జరిగిన ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక మహాసభకు 80 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. సభకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపు ముందు కొందరు గీత పారిశ్రామికులు సంప్రదాయ దుస్తులు పరికరాలుధరించి నడిచారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మహాసభను ప్రారంభిస్తూ "సహకారం లేదా పర్యావసానం" ఇదే నేటి నినాదంకావాలని ఉద్బోధించారు. ఆర్థికాభ్యున్నతికి సహకారోద్యమమే పట్టుగొమ్మ అన్నారు. కులమత వర్గ ప్రాతిపదికపై జరిగే సమావేశాలంటే తనకు సమ్మతి కాదనీ అయినా ప్రజలు తమ ఉపాధులను ఆధారపరచుకొని అభివృద్ధిసాధన కై పథకాలు వేసుకోడానికి సమష్టిగా ఆలోచించుకోవాలనీ సహకారం నెరపుకోవాలనీ శ్రీ సంజీవయ్య అన్నారు. దొంగచాటు పద్ధతిగా సహకారోద్యమంలోకి కొరబడాలని చూసే కంట్రాక్టర్లు, ఇతర స్వార్థ ప్రయోజన పరులపట్ల జాగ్రత్తగా ఉండి గీతపారిశ్రామికులు సహకారసంఘాల ద్వారా అభ్యున్నతి సాధించుకోవాలని ఆయనసూచించారు. అవసరమైన సహకార సంఘాల నిర్వహణకు ప్రభుత్వం తన అధికారులను నిబ్బందనీ సహాయానికి పంపగలదనిముఖ్యమంత్రి తెలిపారు.

తెలంగాణాలో మద్యనిషేధం అమలు కావాలని కొందరు, వద్దని కొందరూ వాదిస్తున్నారనీ యీ సమస్య కొన్ని కష్టాలతో కూడుకొని ఉన్నదనీ అయినా ఏ వర్గానికిగాని నష్టకారి అయ్యేచర్యను ప్రభుత్వం గైకోదనీ శ్రీసంజీవయ్యపేర్కొన్నారు.

మహాసభకు అధ్యక్షత వహించిన మైసూరు అర్యయాడిగర సంఘాధ్యక్షుడు శ్రీ కె.టి. గురుస్వామి దేశంలో మద్యనిషేధం వల్ల ఏర్పడిన పరిస్థితిని తీవ్రంగా విమర్శిస్తూ మద్యనిషేధంవల్ల అదాయ లోపమే కాకుండా అవినీతి లంచగొండి తనాలూ అక్రమ సారాబట్టీలు అధిక మయ్యాయన్నారు. స్వాగత సమితి అధ్యక్షుడు శ్రీ సి. ప్రభాలింగం తెలంగాణాలో మద్యనిషేధం అమలు పరచరాదన్నారు.

పిమ్మట ఆంధ్రప్రదేశ్ గీతపారిశ్రామిక మహాసభలో యీ దిగువ తీర్మానాలు కూడ చేయబడ్డాయి.

ఆంధ్రలో ప్రతిపది మాజీ గీతకార్మిక కుటుంబాలకొక నీరాసొసైటీ ఏర్పాటు చేయాలి.

ఎక్సయిజు ఆదాయంనుండి కొంత భాగం కేటాయించి "గీత పారిశ్రామిక పంచేమనిధి" నేర్పాటుచేయాలి.

నీరా కోసం గీసే చెట్లపై పన్ను తొలగించాలి.

తాటి, యీత చెట్లనుక్కొట్టివేయనీయరాదు.

కెన్నడీ కారు క్రింద పడదలచిన వ్యక్తి

పోలీసులు రోడ్డుపైనుండి లాగివేసిన వైనం

లండన్, జూన్ 5

ఇక్కడ యు.ఎస్. అధ్యక్షులు కెన్నడీ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కారుక్రింద పడుటకు జాంబుల నిషేధించు ఉద్యమ కార్యకర్త ఒకరు ప్రయత్నించగా నల్గురు పోలీసులు ఆతనిని రోడ్డుపై నుండి లాగివేశారు. లండన్ విమానాశ్రయంలో కెన్నడీ దిగివస్తుండగా ఈ సంఘటన జరిగింది.

విశ్రాంతి సమయంలో పాతలేఖల పరిశీలన

కులూలోయలో నెహ్రూ కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 5

మనాలిలో విశ్రాంతి తీసుకున్నపుడు ప్రధాని శ్రీ నెహ్రూ తనతో నున్న కొన్ని పాతలేఖలను పరిశీలించి తర్వాత ప్రచురింపజేస్తారని తెలిసింది.

తనకు తన తండ్రి శ్రీ మోతీలాల్ నెహ్రూ, మహాత్మాగాంధి వ్రాసిన కొన్ని పాత లేఖలను మనాలి తీసుకపోవుచున్నట్లు శ్రీ నెహ్రూ వెల్లడించారు. కొన్ని సంవత్సరాల ముందు ఆయన వాటిని చూడనేలేదట. ఇంతవరకే శ్రీ నెహ్రూ కొన్ని లేఖలను "ఎ బంచ్ ఆఫ్ లెటర్స్" అను పుస్తక రూపంలో అచ్చు వేయించారు.

పన్నెండు మంది సజీవ దహనం

మాహెమన్ గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో

సుల్తాన్‌పూర్, జూన్ 5

సుల్తాన్‌పూర్ జిల్లా మాహెమన్ గ్రామంలో ఈవేళ మూడవ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో పన్నెండు మంది సజీవంగా దహింపబడినారు.

మొత్తం 70ఇండ్లు కాలిపోయినవి. ఈ అగ్నిప్రమాద వివరాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదు.

కాచార్ నాయకులకావిషయం స్పష్ట

పరచబడినట్లు అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

అస్సాంలో కేంద్ర హోంమంత్రి ఆరుదినాల పర్యటన ముగింపు

షిల్లాంగ్, జూన్ 5

అస్సాంరాష్ట్రంలో అధికార భాషగా బెంగాలీని గుర్తించాలన్న డిమాండును తాను అభిమానించబోననీ అస్సాం ప్రభుత్వానికి బెంగాలీని అధికారభాషగా గుర్తించాలని సిఫార్సు చేయననీ కాచార్ బ్రహ్మపుత్రలోయ ప్రాంత ప్రతినిధులకు కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి స్పష్టంచేశారని నేడు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా తెలిపారు.

అయితే అస్సాం ప్రభుత్వ భాషా విధానాన్ని అమలు పరచడం వల్ల కాచార్, బ్రహ్మపుత్ర లోయ ప్రాంత వాసులకు ఏర్పడే కష్టనష్టాలను తొలగించడానికి మాత్రం పాయకక్షులా కృషిచేస్తానని శ్రీ శాస్త్రి హామీఇచ్చినట్లు శ్రీ చాలిహా అన్నాడు.

శ్రీ శాస్త్రి గౌహతి, షిల్లాంగ్, కాచార్ జిల్లాల్లో ఆరుదినాలు పర్యటించారు. రేపు ఆయన ఢిల్లీ వెళ్తారు. తాను బయలుదేరే లోగా అస్సాం భాషా సమస్యకొక పరిష్కార మార్గం లభించగలదన్న ఆశాభావాన్ని శ్రీ శాస్త్రి నేడు విలేకరులతో ప్రసంగిస్తూ వ్యక్తపరిచాడు.

శ్రీ చాలిహా కూడ నేడు విలేకరులతో ప్రసంగిస్తూ రేపు శ్రీ శాస్త్రి బయలుదేరేలోగా కొన్ని నిర్ణయాలు తుదురవచ్చునన్నారు. కాచార్‌లో పరిపాలనా వ్యవహారాల్లో బెంగాలీ భాషను తొలగించి అస్సామీస్ ప్రవేశ పెట్టేఅధికారం మహకుమా పరిషత్తు కిచ్చిన అంశం భాషా చట్టం నుండి తొలగించవలసినదని శ్రీ శాస్త్రి సూచించినట్లు ఆయన వెల్లడించారు. ఇంతకు మిన మహాగత సంవత్సరం ఆమోదింపబడిన చట్టంలో మార్పేమీ అక్కరలేదట.

భాషా వాదమైనాట్టిల రక్షణలు అమలు జరుగగలవనీ, ఏ భాషవారికైనా వారి మాతృభాషలో ప్రాథమిక విద్య జరుపబడుతుందనీ అస్సాం ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి రేపు బయలుదేరే ముందు విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తారు.

కర్నూలుకు శ్రీ సంజీవరెడ్డి రాక

కర్నూలు, జూన్ 5

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి యీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా కర్నూలు చేరారు. ఇక్కడ భారీవర్షం కురిసిన కారణంగా ఆయన ప్రసంగించవలసిఉన్న బహిరంగసభ జరుగలేదు. వాన వెలసిన తరువాత రాత్రి 10-30 లకు ఆయన ప్రసంగం ప్రారంభమైంది. కర్నూలు జిల్లా పరిషత్తు ఆయనకు స్వాగత పత్రం సమర్పించింది.

జోషి హత్యకేసుతో సంబంధమున్న మరో వ్యక్తి

ఘాజీపూర్ పోలీస్‌చే అరెస్టు చేయబడిన వైనం

హైదరాబాద్, జూన్ 5

జోషి హత్య కేసుతో సంబంధముండి పరారీలో నున్నాడని అనుమానమున్న మరో వ్యక్తిని హైదరాబాద్ నగర పోలీస్ (నేరశాఖ) కోరికపై ఉత్తర ప్రదేశ్ ఘాజీపూర్ పోలీస్ అరెస్టు చేసిందని ఇచటి కందిన సమాచారంవల్ల తెలిసింది.

రాకేష్ గంజ్ సిటిజన్స్ సోషల్ క్లబ్‌కు చెందిన శ్రీ జోషి మార్చి 24 న కాహిర్ బిస్‌అలి, తదితరులచే హత్య చేయబడ్డాడు. కాహిర్‌ను, మరో 5 గురు అనుమానితులను పోలీసు యింతవరకే నిర్బంధంలోకి తీసుకొని 4 వ నగర మేజిస్ట్రేటు ముందు వారిపై చార్జిషీట్ దాఖల్ చేసింది.

నిజాం మారుపేరుతోనున్న శ్రీమోజాంగిరాయ్ అను పైఅనుమానితుడు ఉత్తరప్రదేశ్ తైరన్‌పూర్‌కు చెందిన ఘాజీపూర్ జిల్లా జైలులో అతడు నిర్బంధింపబడివాడు. హైదరాబాద్ పోలీస్ శాఖకు చెందిన ఇనస్పెక్టర్ శ్రీ అల్తాఫ్ అహమద్ అనుమానితుని గుర్తించుటకు ఘాజీపూర్ వెళ్ళారు.

బెంగాలీ భాషకు రాష్ట్ర భాషస్థాయి

కల్పించుటకు వీలులేదని అస్సాం ఆర్థిక మంత్రి స్పష్టీకరణ

కలకత్తా, జూన్ 5

అస్సాం రాష్ట్ర భాషగా బెంగాలీ భాషను పరిగణించుటకు వీలులేదని, ఒక జిల్లా భాషకు రాష్ట్ర స్థాయిని కల్పించలేమని అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ ఎఫ్. అలీఅహ్మద్ మొన్న ఇచట చెప్పారు.

ఢిల్లీ నుండి గౌహతికి వెళ్ళుతూ డండం విమాన కేంద్రంలో కొద్దిసేపు ఆగిన శ్రీ అహ్మద్ ప్రధాని నెహ్రూ ప్రతిపాదనను అస్సాం ప్రజలు అంగీకరిస్తారని, భారతదేశంలోను, విదేశాలోను తమ కీర్తిని వ్యాపింపజేయుటకు తోడ్పడిన బెంగాలీ భాష పట్ల తమకు మిక్కిలి గౌరవముందని అన్నారు.

పారిస్‌లో 10 మంది సైనికుల కాల్చివేత

పారిస్, జూన్ 5

పారిస్ ప్రాంతంలో గతరాత్రి పోలీస్ జరిపిన కాల్పుల ఫలితంగా 3 గురు ఆల్జీరియన్‌లతో సహా పదిమంది చనిపోయారని ముగ్గురు ఆల్జీరియన్లు పెక్కుమంది పోలీసులు గాయపడినవారని మరో పదిమంది ఆల్జీరియన్‌లు వళపరచుకోబడినవారని తెలిసింది.

పారిస్ మధ్యభాగంలో ఒక గస్తీ కారుపై మధ్యరాత్రి తర్వాత మషీన్ గన్‌తో జరిపిన దాడివల్ల పోలీసు కాల్పులు సాగించింది. ఆల్జీరియా విప్లవకారులు యీ దాడులు జరిపారని, చనిపోయిన వారిలో 4 గురు మహమ్మదీయ సైనికులని, వీరు పారిస్ ప్రాంత జారక్‌లకు చెందిన ప్రెంచి సైనికులని తెలిసింది.

మొదటి ఇండియన్ ఏర్‌కండిషన్డు లగ్జరీ బస్సులో 8వతేదీన రాష్ట్ర టూరిస్టు సలహా సంఘ సభ్యులు కొందరు గండిపేటకు వెళ్ళివచ్చారు.

అస్సాం భాషా సమస్యపై నెహ్రూ-అజయ ఘోష్‌చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 5

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ యీ వేళ ప్రధాని శ్రీ నెహ్రూనుకలిసి అస్సాం భాషా సమస్యపైచర్చించారు.

40 నిమిషాలు సాగిన తమచర్చలు ప్రయోజకరంగా ఉన్నాయనీ అస్సాంలో సాగుతున్న భాషాందోళనపట్ల సత్వర పరిష్కారం సాధించాలన్న విషయమై తనతో ఆయన ఏకీభవించారనీ శ్రీ అజయఘోష్ అన్నారు.

శ్రీ అజయఘోష్ యిటీవలనే అస్సాంలో పర్యటించారు. త్వరలోనే ఎన్నికలు రానున్నందున అస్సాంలో పేడాదిపాటు యథాస్థితిని కొనసాగించాలన్న ప్రధాని సూచన అనుసరణీయం కాదన్న తన అభిప్రాయాన్ని శ్రీ ఘోష్ ప్రధానికి తెలిపారట.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర మండలి జూన్ 18 న బెంగుళూరులో సమావేశమై అస్సాం సమస్యను తుద్దంగాచర్చించగలదని కాగా తానేప్రధానికి ప్రతిపాదించలేదనిశ్రీఘోష్ అన్నారు

అస్సాం సమగ్రతకు పంరాకుండా బెంగాలీ ప్రజలు, కొండజాతి ప్రజల డిమాండ్లుతీరేట్లు సమస్య పరిష్కారం కావాలని తాము కోర్తామనీ అస్సాం రాష్ట్ర విభజన తమ కిష్టంలేదనీ శ్రీ ఘోష్ తెలిపారు.

బలప్రయోగం ద్వారా వెళ్ళగొట్టుటకు బర్మా ప్రభుత్వ ఉత్తర్వు

రంగూన్, జూన్ 5

ఇండియా బర్మా సరిహద్దులో నాగకొండల జిల్లావద్ద గల బర్మా సైనికానిసేబుల్‌లకు భారత భూభాగము నుండి తమ దేశములో ప్రవేశించే సాయుధులగు నాగుల వధించి వేయుటకు బర్మా ప్రభుత్వము ఆదేశాన్ని ఇచ్చినది.

ఈ మధ్య నాగ విద్రోహ సాయుధుడగు ఫిజో అనుచరులు 700 మంది బర్మా భూభాగములో ప్రవేశించారనీ వారిని బలవంతముగా వెళ్ళగొట్టవలసి జరుగగలదని బర్మా ప్రభుత్వము తెలిపినది.

కృశ్చేవ్-కెన్నడీ చర్చలు:

నిర్ణయాలు జరుగక పోయినా ఆశాభావం

శాశ్వత శాంతికి దోహదకారు లీచర్చలని రష్యా ప్రధాని కృశ్చేవ్ ప్రకటన

వియన్నా, జూన్ 5

వియన్నాలో తాను వెన్నెడీతో జరిపిన సంప్రదింపులు శాశ్వతంగా శాంతిని నెలకొల్పుటకు దోహదం చేయగలవని రష్యా ప్రధాని నికితా కృశ్చేవ్ మాస్కోకు బయలుదేరుటకుముందు యిచటి విమానకేంద్రంలో ఆశాభావం వ్యక్తపరిచాడు.

భారత కాలమాన ప్రకారము వియన్నానుండి కృశ్చేవ్ వ్రయాణించిన విమానం మధ్యాహ్నం 1-48 గంటలకు బయలుదేరింది. ఆయన మాస్కోచేరినట్లు సాయంత్రం వార్త చేరింది.

మాస్కోలో కృశ్చేవ్‌కు మనస్వాగతమివ్వబడింది. "ప్రచ్ఛన్న యుద్ధంనుండి శాంతికి మార్గం వేయబడింది" అని యీ సందర్భంలో మాస్కో రేడియో వ్యాఖ్యానించింది. కృశ్చేవ్ విమానాశ్రయంలోనే ఉండి 40 నిమిషాలతర్వాత రష్యా పర్యటనకు వచ్చిన ఇండోనీషియా అధ్యక్షుడు సొకర్నోకు స్వాగతమిచ్చాడు.

ఆస్ట్రియన్ ప్రెసిడెంట్ వీడ్కోలు వాక్కులకు సమాధానమిస్తూ తనకు యిచట యిచ్చిన స్వాగతానికి ప్రెసిడెంట్‌ను, ఆయన ప్రభుత్వాన్ని, వియన్నాప్రజలను కృశ్చేవ్ అభినందించాడు.

వియన్నాలో తనకెట్టి ఇబ్బందికలుగలేదని, రష్యాగతంలో శాంతిని ప్రయత్నించిందని, యిపుడు ప్రయత్నిస్తున్నదనిముందుగూడా ప్రయత్నించగలదని. నిరాయుధీకరణను యితర అన్ని విచారాలను సంప్రదింపులద్వారా నెరవేర్చుకోవాలని రష్యా కాంక్షిస్తున్నదని కృశ్చేవ్ అన్నాడు.

రెండు దినాల కృశ్చేవ్-కెన్నడీ చర్చలు నిన్న రాత్రితో ముగిశాయి. గత రాత్రి విందు అనంతరము కూడా ఉభయులూ సంప్రదించుకొన్నారు. అనుకున్నదానికన్నా 75 నిముషాలు అధికంగా ఈ చర్చలు సాగాయి. అయితే చర్చల అంశాలు గాని ధోరణి గాని తెలియరాలేదు.

కృశ్చేవ్, కెన్నడీలు నిన్న ఉదయంకూడా 4గంటల పాటు చర్చలుకొనసాగించుకున్నారు.

తరువాత సోవియట్ మృత వీరుల స్మారక స్తూపము వద్ద కృశ్చేవ్ పుష్పగుచ్ఛముంచారు. లో ఎక్కలోతుండగా ఒక అమెరికన్ టెలివిజన్ మహిళా విలేఖరి ఆయనను కలియవ్రయత్నించడము చూసి కృశ్చేవ్ తానే ఆమెవద్దకువెళ్ళి "యువకుడైన మీ అధ్యక్షుడిని తీసుకొని మీరు మాస్కో ఎందుకు రాకూడదు" అన్నాడు. కెన్నడిని గూర్చి మీ అభిప్రాయమేమి అన్న ప్రశ్నకు కృశ్చేవ్ "కొందరికి పొడుగు వారంటే మరికొందరికి పొట్టి వారంటే ఇష్టము. అలాగే లావుగా ఉంటే కొందరికి సన్నగా ఉంటే మరికొందరికి ఇష్టము. ఇదంతా అభిరుచి భేదమే" అన్నాడు.

చర్చల సరళి

కృశ్చేవ్-కెన్నడీ సంప్రదింపుల్లో ఏమీ ఒప్పందాలు కుదురలేదు; ఎవరూ తమతమ అభిప్రాయ ధోరణులనుండి మారలేదు; అయినా తమ చర్చలుప్రయోజనకరంగాఉన్నట్లుప్రకటించారు.

ఉభయులూ మొత్తం 12 గంటల పాటు సమాలోచనలు జరిపారనీ రష్యా ప్రధాని తమతో సమస్యగా బెర్లిన్ సమస్యను ప్రస్తావించడంగాని అర్థమైటం వ్యక్తపరచడంగాని జరుగలేదనీ అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. సంయుక్త ప్రకటనలో మాత్రం లావోస్ స్వతంత్ర తటస్థ రాజ్యంగా రూపొందాలని తామిరువురూ కాంక్షిస్తున్నామన్నారు. లావోస్ సమస్యపైకూడా ఒప్పందం ఏర్పడలేదు వాసోస్సుపై జెనీవాసమావేశపు ప్రతిష్టంభనతొలిగేందుకుఅమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్, రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికోలు యీ వారంలో సమావేశం కాగలరు.

అవేక సమస్యలపై సంప్రదింపులకు తాము మున్ముందునమావేశంఅవుతూ ఉండగలమనికూడా కృశ్చేవ్-కెన్నడీలు ప్రకటించారు.

ఐసెన్‌హోవర్ హయాంలో వైట్ హౌస్ ప్రచార కార్యదర్శిగా ఉన్న జేమ్స్ హాగర్టీ నిన్న వియన్నా నుండి ఒకవార్తా ప్రసారంలో ప్రసంగిస్తూ ప్రపంచతీవ్రత పడలింపు, జెనీవాలో జరుగుతున్న లావోస్ నిరాయుధీకరణ సమావేశాల ప్రగతి పాధ్యమయ్యే పథంలో తాను రష్యా పర్యటనకు వస్తానని కృశ్చేవ్ ఆహ్వానాన్ని అందుకొంటూ పరతులు విధించినట్లు పేర్కొన్నాడు.

బహుశా యీ సంవత్సరాంతంలో కెన్నడీ మాస్కోకు పోవచ్చునని అనుకుంటున్నారు.

కృశ్చేవ్-కెన్నడీ చర్చలపై మాస్కోరేడియో ప్రసారంతో "ఇదొక మంచి ప్రారంభం" అని వ్యాఖ్యానించబడింది.

డీన్‌రస్క్ నిరాశ

వియన్నా నుండి ప్యారిస్‌కు వేడు చేరిన అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ కృశ్చేవ్-కెన్నడీ చర్చలను గురించి నాటోకౌన్సిల్ సమావేశానికి నివేదిస్తూ అంతగా ఆశాభావం ఏమీ వెల్లడించలేదని అభిజ్ఞులు తెలిపారు. డీన్‌రస్క్ ధోరణి నిరాశనే వెల్లడించిందట. బెర్లిన్ వ్యవహారంపై రష్యా ధోరణిలో మార్పులేక పోవడము బహుశా కొన్నాళ్ళ అనంతరం యీ సమస్యపై ఏదైనా రష్యా ధాటెంతిని ఎదుర్కోవలసి రాగలదన్న అనుమానమూగా యీధోరణికి హేతువులు కావచ్చునని అనుకుంటున్నారు.

కెన్నడీ- మాక్మిలన్ చర్చలు

వియన్నానుండి బయలుదేరిన కెన్నడీ యీవేళ లండన్ చేరాడు. ఆయన బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో చర్చలుజరిపి వియన్నా చర్చలను సమీక్షించారు.

గాంధారి, దోమకొండ గ్రామాల్లో పశు వైద్యశాలలు

నిజామాబాదు జిల్లాలో 30 వేల టన్నుల ఎరువు పంపిణీ

నిజామాబాద్, జూన్ 5

నిజామాబాదు జిల్లాపరిషత్తు రెండవ స్థాయిసంఘం జిల్లా కలెక్టర్ శ్రీ దిల్‌సుఖ్‌రాం అధ్యక్షతన సమావేశమై పరిషత్తుము మంజూరి చేసిన ఎరువులను బ్లాక్‌లకు పంపకం చేసింది. మంజూరయిన 30160 టన్నుల ఎరువులో అమ్మోనియం యూరియా, అమ్మోనియం సల్ఫేట్ సైక్లేట్ అమ్మోనియా సైక్లేట్ లుఉన్నవి. పంపిణీ యిలాఉంది: నిజామాబాదు 1387.4, నవ్విపేట 1859.2 బోధన్ 2269.8, ఎడ్‌పల్లి, 1862.8, బాన్సువాడ, 2217.8, మధుమూర్ 198.4, ఎల్లారెడ్డి, 1595.7, కామారెడ్డి 1064.4, దోమకొండ 880.7, ఆర్మూరు 1862.5 మొర్తాడ్ 964.8, భేమ్‌గల్ 1228.5 టన్నులు. రు. 15 వేలు పండ్ల అభివృద్ధి కొరకుబ్లాక్‌లకు పంచిపెట్టటానికి వ్యవసాయశాఖ మంజూరినిచ్చినది. ఎలక్ట్రిక్ మోటారులు తకావిగా ఒకటి ఆర్మూరు, ఒకటి మొర్తాడ్. ఆయిల్ ఇంజన్ ఒకటి బాన్సువాడ ఒకటి నిజామాబాద్‌కు మంజూరి అయినవి. గ్రామీణ పశువైద్యశాలగాంధారిగ్రామములో, పశు చికిత్సాలయము ఒకటి దోమకొండ గ్రామములో స్థాపించుటకునిర్ణయించబడినది.

రు. 70 వేలు చెరువులకు మరమ్మతుకు ప్రభుత్వంచే మంజూరి చేయబడింది. క్షీరి పెట్టవలయునో అతిత్వరలో ఉత్తర్వు ఇవ్వగలదని తెలియుచున్నది.

రెండవ కామన్‌వెల్తు విద్యా మహాసభ

న్యూఢిల్లీ, జూన్ 5

భారత ప్రభుత్వ ఆహ్వానంపై రెండవ కామన్‌వెల్తు విద్యామహాసభ న్యూఢిల్లీలో విజ్ఞాన భవన్‌లో 1962 జనవరి 11 నుంచి జనవరి 25 వరకూ జరుగుతుందని కామన్‌వెల్తు విద్యా వ్యవహారసంఘం లండన్‌లో ప్రకటించింది.

ఆక్స్‌ఫర్డులో యిదివరకు జరిగిన కామన్‌వెల్తు విద్యా మహాసభ ప్రారంభించిన కార్యక్రమాల ప్రగతిని సమీక్షించడం, యింతవరకూ గడించిన అనుభవం దృష్ట్యా మరికొన్ని ప్రణాళికలు వేసుకోవడం యివే యీ మహాసభ లక్ష్యాలు.

తొలి కామన్‌వెల్తు విద్యా మహాసభ ఆక్స్‌ఫర్డులో 1959 జూలైలో జరిగింది. ఆ మహాసభ నిపుణుల ప్రకారము కామన్‌వెల్తు విద్యా వ్యవహార సంఘం యేర్పాటు చేయబడింది. ఆసంఘం, న్యూఢిల్లీలో జరిగే మహాసభలో పాల్గొనే ప్రభుత్వాలూ యీ మహాసభకు చర్చనీయాంశావళిని రూపొందిస్తున్నాయి.

తుడుగా శ్రీ ఎం. ఎల్. ద్వివేది (యు.పి), ఉపాధ్యక్షుడుగా అబ్దుల్ లతీఫ్ (యు.పి), ప్రధాన కార్యదర్శిగా అశుతోష్ ముఖర్జీ (ఢిల్లీ), సంయుక్త కార్యదర్శిగా యూసుఫ్ హుస్సేన్ ఖాన్ (ఆంధ్ర), కోశాధికారిగా కె.జి. అగర్వాల్ (ఢిల్లీ) ఎన్నికయ్యారు.

కార్యవర్గానికి ఎన్నికైనవారువీరు: రవిరాజ పురుషోత్తమదేవ్, ఆచంట లక్ష్మీపతి, ప్రియవ్రతశర్మ, ఆర్.ఆర్. ఫాటక్, ఎన్.ఎస్. భట్నగర్, కె. వి. కులకర్ణి, వి.డి. ఎక్కారే, ఎ.ఎన్. నంద, ఎస్. ఎన్. బోస్, కె. ఎన్. మిశ్ర, దర్బారీలాల్ శర్మ, హమ్మద్ ఉస్మానీ, ప్రేమశంకర్, గోపాలదత్త శర్మ.

1962 అంతర్జాతీయ వైద్య చారిత్రక మహాసభను జరిపించేందుకై హైదరాబాద్ ఆయుర్వేద బోర్డు అధ్యక్షుడు డా॥ ఆచంట లక్ష్మీపతి అధ్యక్షుడుగా ఒక సన్నాహకమండలి 10 మందితో ఏర్పాటైంది కూడ.

దేశీయవైద్య కేంద్ర మండలి

నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, జూన్ 5

దేశీయ వైద్య విధానాల కేంద్ర మండలి నూతన కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీ ఎం. ఎల్. ద్వివేది (యు.పి), ఉపాధ్యక్షుడుగా అబ్దుల్ లతీఫ్ (యు.పి), ప్రధాన కార్యదర్శిగా అశుతోష్ ముఖర్జీ (ఢిల్లీ), సంయుక్త కార్యదర్శిగా యూసుఫ్ హుస్సేన్ ఖాన్ (ఆంధ్ర), కోశాధికారిగా కె.జి. అగర్వాల్ (ఢిల్లీ) ఎన్నికయ్యారు.

కార్యవర్గానికి ఎన్నికైనవారువీరు: రవిరాజ పురుషోత్తమదేవ్, ఆచంట లక్ష్మీపతి, ప్రియవ్రతశర్మ, ఆర్.ఆర్. ఫాటక్, ఎన్.ఎస్. భట్నగర్, కె. వి. కులకర్ణి, వి.డి. ఎక్కారే, ఎ.ఎన్. నంద, ఎస్. ఎన్. బోస్, కె. ఎన్. మిశ్ర, దర్బారీలాల్ శర్మ, హమ్మద్ ఉస్మానీ, ప్రేమశంకర్, గోపాలదత్త శర్మ.

జెనీవాకు సౌవన్న ఫౌమా, సౌఫన్నవాంగ్‌ల ప్రయాణం

పెకింగ్‌లో చౌఎన్‌లైతో చర్చలు

హాంగ్‌కాంగ్, జూన్ 5

జెనీవాలో జరుగుతున్న లావోస్ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం బయలుదేరిన తటస్థవాద మాజీప్రధాని సౌవన్న ఫౌమా, పాథెట్‌లావో నాయకుడు సౌఫన్నవాంగ్‌లు నేడు పెకింగ్ చేరారు. చైనా ప్రధాని చౌఎన్‌లై వారితో నేడు చర్చలు జరిపాడు.

నామోన్‌లో జరుగుతున్న త్రైపాక్షిక ప్రతినిధుల సమావేశం వియన్‌టైన్ ప్రతినిధి కోరికపై బుధవారం వరకూ వాయిదా పడింది.

నేడు బాంకాక్‌లో థాయిలాండ్ విదేశాంగమంత్రి థానట్ ఖోమర్ ఒక ప్రకటనచేస్తూ జెనీవా సమావేశంలో దక్షిణవత్న లావోస్ పార్టీలకు స్థానం ఇవ్వబడకపోతే సమావేశం నుండి థాయిలాండు వాకౌట్ చేయగలదని తెలిపాడు.

విత్తనాలపై అల్ట్రా వైలట్ కిరణ ప్రసరణ

మాస్కో, జూన్ 5

జొన్న, గోధుమ, బార్లీ, ఓట్స్ విత్తనాలపై అల్ట్రావైలట్ కిరణాలను ప్రసరింపజేసే ఉత్తమ పద్ధతిని సోవియట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

విత్తనాలను జల్లెముందు వాటిపై యీ కిరణాలను ప్రసరింపజేస్తే ఆహార ధాన్యాల రాలుబడి 12 శాతమూ, జొన్న రాలుబడి 15 శాతమూ పెరుగుతుందని పరిశోధనల వల్ల వెల్లడయింది. మాస్కో ప్రాంతములో యీ విధమైన విత్తులను 9000 హెక్టర్లలో వాటగా ధాన్యముపంట రాలుబడి బాగా ఎక్కువైంది.

విత్తులపై అల్ట్రావైలట్ కిరణాలను ప్రసరింపజేయడము ఒక ప్రత్యేక కర్మాగారములో జరుగుతూంది.

ఇలాంటి కర్మాగారాలు ఐపారేజ్యే ప్రాంతములో చాలా చేశాయి వద్ద నెలకొల్పబడతాయి.

ప్రకటన

తేది 11-5-61న హైదరాబాదు వయా సిద్దిపేట నుంచి అలేరువెళ్లే వగలు 8 గంటల బస్సులో బి. వెంకటరామారెడ్డి ప్రెసిడెంటు, అల్యాబాదుగారిది బ్యాగు మరియు కొన్ని ముఖ్యకాగితములు మరచినారు. ఆ కాగితములను ఈక్రింది అడ్రసుకు అందజేసినవారికి రు. 50లు బహుమతి యివ్వబడును.

శ్రీ బండి వెంకటరామారెడ్డి
ప్రెసిడెంటు
పోస్టు నెం. 948 అల్యాబాద్
తా॥ మెదిచర్ల.

మూడవ వారము
నేటి నుండి 8-6-61 వరకు
సా॥ 2-00 గం॥
ప్రత్యేక మ్యాటినీ
తెమినీ పిక్చర్స్:
బాలనాగమ్మ
కొత్త ప్రింట్ (తెలుగు)
తా॥ పుష్పవల్లి, కాంచనమాల, మల్కాజీరావు.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

4 వ సంయుక్త వారము
మహేంద్రా పిక్చర్సు వారి
కృష్ణ ప్రేమ

సంగీతం: పెండ్యాల.
తా॥ జమున, ఎస్. వరలక్ష్మి, గిరిజ, బాలయ్య, రేలంగి, మొ॥
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ నిజాంబాద్
ఆటలు: 6-15, 9-30.
శ్రీనివాస్ - వరంగల్
—శ్రీ ఫిలిమ్స్ విడుదల.

రు. 20 లక్షల ఋణ సహాయందుర్వినియోగం
బిహార్ లోని 5 వందల లఘుపరిశ్రమలచే
పాట్నా, జూన్ 5
ప్రభుత్వం ఇచ్చినఋణాల దుర్వినియోగం చేసినందువల్ల దాదాపు ఐదువందల పారిశ్రామిక సంస్థల నుండి ఇచ్చిన అప్పుల తిరిగిరాబట్టవలసినదిగా బిహార్ ప్రభుత్వంఉత్తర్వులజారీచేసింది. వాల్గువేల ఏడువందల చిన్నతరహా పరిశ్రమలకు బిహార్ ప్రభుత్వం ఒకటిన్నరకోట్ల రూపాయల అప్పుఇచ్చింది. ఈ డబ్బులో దాదాపు ఇరువదిలక్షలు దుర్వినియోగం చేయబడింది.

శాంతాక్రజ్ విమాన కేంద్రంలో 300 చేతి గడియారాల పట్టుబడి
బొంబాయి, జూన్ 5
సింగపూర్ నుండి మొన్న రాత్రి విమానంలో యిచటికి వచ్చిన యిద్దరు భూటాన్ జాతీయులనుండి 300 చేతి గడియారాలను శాంతాక్రుజ్ విమాన కేంద్రంలో కస్టమ్స్ అధికారులు వశపరచుకున్నారు. ఇండియా పాస్‌పోర్టులు కలిగియున్న వీరిద్దరూ తాము దలైలామాకు భక్త్యంజలి సమర్పించుటకు వచ్చినట్లు తెలిపారు. గడియారాలు సూటుకేసుల అడుగుభాగాల్లో దాచబడియుండినవి. అధికారులు యింకా విచారణ జరుపుచున్నారు. వీరినుండి లభించిన గడియారాల ఖరీదు దాదాపు రు. 25 వేలు వుంటుంది.

సయ్యద్ రజ్వీ మృతి

హైదరాబాదు, జూన్ 5
హైదరాబాద్ మీద పోలీస్ చర్య జరిగిన రోజుల్లో [1948] న్యూఢిల్లీలో నిజాం ప్రభుత్వ ఏజంట్ జనరల్‌గా పనిచేసిన సయ్యద్ మొహియుద్దీన్ అహ్మద్ రజ్వీ నిన్న 65 వ యేట యిక్కడ చనిపోయాడు. ఈయనఒకప్పుడు నిజాం ప్రభుత్వ ఉన్నత కార్యదర్శిగా కూడా పనిచేశాడు. మాజీ క్రికెట్ టెస్టు కెప్టెన్ గులాంఅహ్మద్ ఈయన మేనమామ.

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ బ॥ అష్టమి
వ. 1-55 పూ.భా. లా. 11-3
ఉ. వ 6-10 మొ: 7-42 వరకు
(శాలివాహన శకము: 1883)
6-6-1961 మంగళవారము

" వాయువుల నియత వృత్తి మనో యంత్రిణ బొమల నడుమ నూల్కొలిపి విచేష్టాయిత శరీరుఁ డై మూర్ధాయోజితములుగఁ జేసి యత్తలఁ జేర్చెన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

6 జూన్ 1961
మంగళ వారము

ఆయుర్వేద వైద్య విధానము

ఈ వారము హైదరాబాదు నగరములో దేశీయ వైద్య కేంద్ర కౌన్సిల్ సమావేశాలు జరిగినవి. ఈ సమావేశాలలో జరిగిన ప్రసంగాలవివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. ఈ ప్రసంగాలలో ఆయుర్వేదవైద్యమునకు సంబంధించిన సమస్యలను సమగ్రముగా పరిశీలించుట జరిగినది. ఈ సమావేశాలకు అధ్యక్షత వహించిన శ్రీ ముకుందలాల్ ద్వివేది గారు, స్వాగతోపన్యాసమిచ్చిన శ్రీ ఆచంట లక్ష్మీపతి గారు తమ ప్రసంగాలలో విలువగల సూచనలను గావించియున్నారు.

ఆధునిక వైద్య విధానముతో పోల్చినప్పుడు కొన్ని విషయాలలో ఆయుర్వేద వైద్య విధానము అసమగ్రముగా కనుపించుచున్నది. ముఖ్యముగా శస్త్రచికిత్స మొదలైన వానిలో ఆయుర్వేదము వెనుకబడియున్నదని చెప్పకతప్పదు. అనేక శతాబ్దాలనుండి ఆయుర్వేద విజ్ఞానరంగములో ప్రోత్సాహము లేనందువలన ప్రగతికుంటుపడినది. అందువలన ఆయుర్వేదము యీనాడు అసమగ్రముగా నున్నదని చెప్పవలసి యుండును. కావున ఆయుర్వేదమునకు అనుబంధముగా విద్యార్థులకు ఆధునిక వైద్య విధానములోని మూలసూత్రాలను బోధించవలసిన అవశ్యకత యేర్పడుచున్నదని యీ కౌన్సిల్ సమావేశాలకు అధ్యక్షత వహించిన మహాశయులు ఉద్ఘాటించినారు. ఈ సందర్భమున కొంతకాలముక్రింద హైదరాబాదు నగరములో చెలరేగిన ఆందోళనను గూర్చి ప్రస్తావించవలసి యున్నది. శుద్ధ ఆయుర్వేదమును మాత్రమే ఆయుర్వేద సంస్థలలో బోధించుట ఉపయుక్తము కాదనియు, దీనికి తోడుగా కొంత ఆధునిక వైద్య విజ్ఞానమును గూడ బోధించవలసి యుండుననియు, విద్యార్థులు కొంతకాలము క్రింద ఒక ఉద్యమమును నిర్వహించియుండిరి. ప్రభుత్వము యీ సందర్భమున దేశీయ వైద్య కేంద్ర కౌన్సిల్ అధ్యక్షులు గావించిన సూచనను గమనించగలదని ఆశించుచున్నాము. ప్రస్తుతము ఆయుర్వేదసంస్థలలో శుద్ధఆయుర్వేదమును మాత్రమే బోధించుట జరుగుచున్నదని తెలియుచున్నది.

ఆయుర్వేదములో పరిశోధనను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత యీ సమావేశములో జరిగిన ప్రసంగాలయందు ఉద్ఘాటించబడినది. ఇంతకు ముందు మేము బహు పర్యాయములు సంపాదకీయముగా యీ ఉద్ఘాటనగావించియున్నాము. కొన్ని శతాబ్దాలనుండి ఆయుర్వేద రంగములో యిటువంటి పరిశోధన జరుగలేదు, అందుచేత ఆయుర్వేద విజ్ఞానాభివృద్ధికి తీవ్ర ప్రతిబంధకము కలిగినది. కొన్ని విషయాలలో ఆయుర్వేదము వెనుకపడినప్పటికిని, కొన్ని విషయాలలో ఆధునిక వైద్య విధానముకన్న ఆయుర్వేదము యెక్కువ సమర్థవంతము మరియు ఉపయోగకరముగానున్న నిదర్శనాలు చూపించవచ్చును. కావున మిక్కిలి ఉపయుక్తమైన యీ వైద్య విధానమును ప్రజలకు అందుబాటులోనికి తీసికొనిరావలసి యుండును. అంతేకాదు, ఆయుర్వేదములో పరిశోధనకు సంపూర్ణ అవకాశాలు కల్పించి ప్రోత్సహించవలసి యుండును. దేశములోని ఆయుర్వేద కళాశాలలను విశ్వవిద్యాలయాలకు అనుబంధ సంస్థలుగా నుంచవలెనని యీ సమావేశాలలో మరొక సూచన చేయబడినది. ఈ సూచన సానుభూతితో ఆలోచించదగి యున్నది.

ప్రస్తుతము మనదేశములోనున్న ఆయుర్వేద సంస్థలలో భిన్నమైన పాఠ్య ప్రణాళికలు అమలులో నున్నవి. ఈ సంస్థలన్నింటికిని ఒకే విధమైన పాఠ్య ప్రణాళిక రూపొందించుట మిక్కిలి అవసరము. ఆయుర్వేద విజ్ఞానాభివృద్ధికి యిది మిక్కిలి ఉపయుక్తము కాగలదు. ఆయుర్వేదములో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సును ప్రవేశపెట్టవలెనని యీ సందర్భమున చేయబడిన మరొక సూచన గూడ మిక్కిలి ప్రయోజనకరమైనది. ఈ సమావేశములో సూచింపబడినట్లుగా ప్రతి రాష్ట్రములోను కనీసము ఒక ఆయుర్వేద సంస్థలోనైనను పోస్టు గ్రాడ్యుయేటు కోర్సును ప్రవేశపెట్టుట మిక్కిలి అవసరము. ఆయుర్వేద విజ్ఞానమును గూర్చియు, మూలికలు, ఓషధుల గుణములను గూర్చియు సమర్థులైన విజ్ఞానులు పరిశోధన గావించుటకు కావలసిన సదుపాయాలను యేర్పాటు చేయవలసి యుండును. పోస్టు గ్రాడ్యుయేటు కోర్సును బోధించు సంస్థలలో యీ కృషి జరుగుటకు సౌకర్యాలను కలిగించవచ్చును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుర్వేదానికి తగు ప్రాధాన్యము నీయగలవని ఆశించుచున్నాము. ——

హయ్యర్ సెకండరీ విద్యాపథకం

ప్రజాభిప్రాయసేకరణ గడువు పొడిగింపు

హైదరాబాద్, జూన్ 5
హైస్కూలు, హయ్యర్ సెకండరీ స్కూలు విద్యావిధానాలకు సంబంధించిన యేకీకృత విద్యాపథకం గురించి విద్యావేత్తలు, ఉపాధ్యాయులు యింకా తదితరులు వారివారి అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపుటకు పెట్టినగడువును జూన్ 30వ తేదీవరకు పొడిగింపబడినట్లు తెలుస్తున్నది. ఈ పథకానికి చెందిన పాఠ్యావళి వివరాలపైప్రజాభిప్రాయము సేకరించుటకై వాటిని మార్చి 16న వెలువడిన ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించటంజరిగింది.

ఈకొత్త విద్యాపథకంద్వారా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అమలునందున విద్యాపద్ధతులను సమన్వయం చేయాలని అభిమానవిషయాలను విద్యార్థులు యెంపిక చేసుకొనే పద్ధతికి స్వస్తిచెప్పాలని ప్రభుత్వం సంకల్పించింది.

జనాభానుఅదుపులో ఉంచడం అత్యవసరం

కుటుంబనియంత్రణ మండలి సమావేశంలో శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 5
అన్నింటిలోకిప్రేమాదరహితమై శక్తిమంతంగా పనిచేసేలోపలికి తీసుకునే గర్భనిరోధక ఔషధాలు మనశాస్త్రజ్ఞులు కనుక్కొనంతకాలం సంతానని రోధక శస్త్రచికిత్స ఒక్కటే మనదేశంలో ప్రచారంలోకి తీసుకుని రావలసినసాధనం అన్నారు ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బూర్గులరామకృష్ణరావు ఆయన నైనిటాల్‌లో ఈమధ్య జరిగిన కేంద్రకుటుంబనియంత్రణమండలి 11వ సమావేశాన్నిప్రారంభిస్తూ పైవిధంగా చెప్పారు.

సంతాననిరోధక పద్ధతులను ముఖ్యంగా గ్రామీణప్రాంతాలలో ప్రచారంలోకి తీసుకొనిరావడంలో స్వచ్ఛంద సంస్థలకు ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. ఈకార్యక్రమాన్ని ఇంకా శీఘ్రంగా కొనసాగించేందుకు యీమండలి శక్తివంతమైన కొత్తపద్ధతులను కనుగొనవలసిందిగా కోరారు. ఈవిషయంపై ఇంకాఎక్కువగోష్ఠులు యేర్పాటుచేయడం అటువంటి ఒక పద్ధతి కాగలదని ఆయన భావించారు. కొద్దికాలంక్రిందట కుటుంబనియంత్రణ విషయం పదిమందిలో చర్చించే విషయం కాదని అనుకునేవారు. పెరిగిపోతున్న జనాభా సమస్య దృష్ట్యా యీ విషయానికిప్పుడు మనదేశంలో చాలా ప్రపంచంఅంతటా ప్రాధాన్యం వచ్చింది. మనదేశంలో ప్రథమ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమంలో కుటుంబనియంత్రణ విషయానికిచాలా స్వల్పమైన ప్రాధాన్యం ఇచ్చారు. కాని రెండవప్రణాళిక కార్యక్రమంలో యీవిషయమైచెప్పుకోదగినకృషి జరిగింది. మనజనాభాసమస్య నిజంగా పెద్దసమస్యే. మనజనాభాలో ఏపేటా సుమారు 2.75 శాతం పెరుగుదల కన్పిస్తున్నది. అందువల్ల ఇదేమీస్వల్ప విషయంకాదు. తృతీయప్రణాళికలో మొత్తం 25 మిలియన్‌ల మందికి ఉద్యోగాలు చూపించవలసి వుంటుంది జనాభా పెరుగుదలవల్ల ప్రాథమికావసరమైన ఆహారానికికూడా కొరత యేర్పడుతుంది. ప్రణాళికలకాలంలో జాతీయఆదాయం పెరుగుతున్నప్పటికి జనాభా పెరుగుదలకారణంగా ఒక్కొక్కరికి వచ్చేసగటుఆదాయం అంతగా పెరగలేదు. మన ప్రజల జీవన ప్రమాణాలను అనతికాలంలో పెంచాలి అంటే కుటుంబనియంత్రణ కార్యక్రమం పూర్వంకంటెఎక్కువగా అమలు పరచవలసిఉన్నది. మొదటిప్రణాళికాకాలంలో 145 కుటుంబనియంత్రణ కేంద్రాలు మాత్రమే ఉండగా రెండవ ప్రణాళికాకాలంలో వీటిసంఖ్య 1500 పెరిగింది. ఇదికాక రెండవప్రణాళికాకాలంలో కుటుంబనియంత్రణ విషయంలో సలహాలు ఇచ్చే చికిత్సా కేంద్రాలు 2000 పైచిలుకుగా ఏర్పడ్డాయి. వీటిసహాయంతో మొత్తం భారతదేశంలో 1956లో 8000మంది కొంచెతక్కువగా సంతాననిరోధక శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. ఇల్లా సంతాననిరోధక శస్త్రచికిత్సలు చేయించుకొన్నవారిసంఖ్య గత సంవత్సరం అనగా 1960లో అయిదురెట్లు పెరిగింది. కుటుంబనియంత్రణ పద్ధతుల విషయంలో శిక్షణపొందిన వారిసంఖ్య మొదటి ప్రణాళికాకాలంలో 67 మాత్రమే కాగా రెండవ ప్రణాళికా కాలంలో శిక్షణపొందిన లేదా శిక్షణ పొందుచున్న వారిసంఖ్య 3660 వరకు పెరిగింది.

దేశంఅభివృద్ధిచెందాలంటేజనాభా పెరుగుదలను అదుపులో పెట్టడం అత్యవసరం. ఆయారాష్ట్రాలలోను ఒకే రాష్ట్రంలో ఆయాప్రాంతాలలోను జనాభా పెరుగుదల రేట్లలో ఎంతో వ్యత్యాసం కన్పిస్తున్నట్లు శ్రీ కర్మార్కర్ తమప్రసంగంలో వెల్లడించారు ఈవిషయాన్ని కొంతవరకు పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను. కుటుంబనియంత్రణ కార్యక్రమం కొన్ని రాష్ట్రాలలోకంటె మరికొన్ని రాష్ట్రాలలో తక్కువగా పురోగమిస్తోంది. ముఖ్యంగా దక్షిణరాష్ట్రాలలో యీ కార్యక్రమం ఎక్కువ సఫలమైంది. ఈవిషయాన్నికూడా మండలి పరిశీలించవలసిఉంది. కొన్నిప్రాంతాలలో యీకార్యక్రమంసఫలం అవడానికి తోడ్పడిన పరిస్థితులు ఏమిటో పరిశీలించి ఇతర ప్రాంతాలలోకూడా ఇలాంటి ఏర్పాట్లేచేయవలసిఉంటుంది

ఉదయవ్యాధి, మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు ఎంత ముఖ్యమైనవో యీ కుటుంబనియంత్రణ కార్యక్రమంకూడా అంతే ముఖ్యమైనదనినాఅభిప్రాయం. అందువల్ల ప్రభుత్వం యీవిషయంలో ఖర్చుకు వెనుకాడకూడదు.

కుటుంబనియంత్రణ కార్యక్రమం నిర్వహణలో యెదురౌతున్న చిక్కులను పరిశీలించవలసిందిగా కూడా మండలిని కోరుతున్నాను. ——

కెన్నడీ-క్రుశ్చేవ్ చర్చల ఫలితాలు

ఆహ్వానింపదగినవిగాఉన్నాయని ప్రధాని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 5
కెన్నడీ క్రుశ్చేవ్ వియన్నాలో జరిపిన సంప్రదింపులు విజయవంతంగా ముగియడాన్ని ప్రధాని నెహ్రూ నేడు ఆహ్వానించారు. ఈసంప్రదింపుల ప్రభావం జెనీవాలో లాపోస్ చర్చలపైనను ఇతర అంతర్జాతీయ వివాదాలపైననుపడగలవని అన్నారుపీరు.

ఈ ప్రపంచ అగ్రనాయకుల సమావేశాన్ని ఆహ్వానిస్తూ శ్రీ నెహ్రూ తమకు వీరిసమావేశాన్నిగూర్చి రేడియోలు, పత్రికలద్వారా లభించే సమాచారం మినహా ప్రత్యేకమైనది ఏదీ లభ్యంకాలేదన్నారు.

.....

అణుశాస్త్రంలో శిక్షణపొందిన ముగ్గురు ఆంధ్రులు

అర్గోన్(ఇలినాయ్), జూన్ 5
ఇక్కడున్న అంతర్జాతీయ అణుశాస్త్ర ఇంజనీరింగు కళాశాలలో తాజాగా పట్టభద్రులయిన వారిలో 11మంది శాస్త్రవేత్తలు భారతీయులు ఈ కళాశాలనుంచి పట్టభద్రులైన మొత్తం 57 మంది శాస్త్రవేత్తలు 16 దేశాలనుంచి వచ్చి, తొమ్మిదినెలల పాటు ఉన్నత ప్రయోగాలు పొందారు; లేదా రేటరీలో పనిచేసి నేర్చుకొన్నారు. అమెరికా అణుశక్తి సంఘం వారి "శాంతికి అణుశక్తి" కార్యక్రమాన్ని అనుసరించి వీరికిశిక్షణ గరపారు.

వీరిలో చాలామంది అమెరికాలోని అణుశక్తి పరిశోధనాలయాలనుదర్శించటానికి శనివారం బయలుదేరి వెళ్లారు. విమ్మట తమతమ దేశాలకు వెళ్ళి అణుశక్తి రియాక్టర్లలో గాని, పరిశోధనలలో గాని పనిచేస్తారు. తక్కినవారు అర్గోన్ లో నే ఉండితాము ఎన్నుకొన్న మరికొన్ని కార్యక్రమాలనుపూర్తి చేసుకొంటారు

ఈ కళాశాల అర్గోన్‌లోని ప్రధాన కళాశాలకు శాఖ. ఈ రెండింటిలోను కలిసి ఇంతవరకు అనేక వేల మంది అమెరికన్ శాస్త్రవేత్తలు, 46 దేశాల నుంచి వచ్చిన సుమారు 700 మంది విదేశ శాస్త్రవేత్తలు శిక్షణపొందారు.

ఈసారి ఇక్కడ పట్టభద్రులయిన 11 మంది భారత శాస్త్రవేత్తలుకూడా ట్రాంబేరియాక్టరులోపనిచేస్తున్నారు- వారిపేర్లు ఇవి: మనోతల్ జి. భిడే, రమేశ్ చౌధురి, అమిమ్ సి.బాజ్పాయ్, జగ్‌టిర్ ఎస్. దహియా, సుమిత్ కుమార్ కపిల్, సదానంద్ కాసర్‌గోడ్, రఘుపతి కృష్ణమూర్తి, విలాందర్ కె. మెహతా, నివర్తి ఎస్. మూర్తి, ఎం. నంబూద్రి, నిష్టల ఏ. నరసింహం. ——

గ్రామోద్యోగుల వేతనాలు

పెంచాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

తేలప్రోలు, జూన్ 5
గ్రామోద్యోగుల కార్యకర్తలు రోజురోజుకు పెచ్చుగుచున్నవి. అనేకములయిన కార్యక్రమాలలో ప్రభుత్వం గ్రామోద్యోగుల నియామకం చేస్తున్నది. వారి జీవితావసరములదృష్ట్యా వారికిస్తున్న వేతనాలు పెంచాలి అంటూ ఆంధ్ర ప్రజాపార్టీనాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం తేలప్రోలు గ్రామంలో జరిగిన గన్నవరం, నూజివీడు తాలూకాల గ్రామోద్యోగుల సభను ప్రారంభిస్తూ అన్నారు.

సభకు గురజాడ కరణం భానుమూర్తి అధ్యక్షత వహించారు.

కాటూరు, ముదునూరు, పురుషోత్తమపట్నం కరణాలు, శ్రీ నండూరి అయోధ్యరామయ్య ఆస్కూరు మున్సబ్ సుంకర వెంకట్రామానందరావు ప్రసంగించారు. గ్రామోద్యోగులవేతనాలు, వంశపారంపర్యాన్ని తీసివేయరాదనీ, గ్రామోద్యోగుల సాధకబాధకములను పండిత నెహ్రూగారికి నివేదించ రాష్ట్రసంఘం రాయబార కమిటిని పంపాలనీ తీర్మానించారు.

దక్షిణ మండలంలో క్రొత్త కంపెనీలు

జనవరి నుండి మార్చివరకు 119 స్థాపన

మద్రాసు, జూన్ 5
ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో కూడిన దక్షిణ మండలంలో 1961 సంవత్సరం మార్చి 31 వ తేదీతో అంతమైన మొదటి మూడు మాసాలలోనూ మొత్తము రు. 653.92 లక్షల అనుమతి పొందిన మూలధనంతో 119 కంపెనీలు రిజిస్టరు చేయబడ్డాయి. వీటిలో 89 కంపెనీలు మద్రాసు రాష్ట్రంలోనూ, 15 కంపెనీలు కేరళలోనూ, 8కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లోనూ, 7 కంపెనీలు మైసూరులోనూ ఉన్నాయి. క్రొత్తగా ఏర్పడిన యీ కంపెనీలలో 64 పబ్లిక్ కంపెనీలు, 104 ప్రయివేటుకంపెనీలు, ఒకటి వాటాలూలధనంలేని గ్యారంటీ కంపెనీ. పబ్లిక్‌కంపెనీల అనుమతించిన మూలధనం మొత్తం రు. 297.00 లక్షలు. ప్రయివేటు కంపెనీల మొత్తం అనుమతించిన పెట్టుబడి రు. 356.92 లక్షలు. మద్రాసు రాష్ట్రంలో క్రొత్తగా రిజిస్టరైన కంపెనీలలో ఎక్కువ భాగం రవాణా కంపెనీలు. వీటి సంఖ్య 84. చెల్లించిన మూలధనంలో పెరుగుదల రు, 1104.09 లక్షలుంటుంది. మద్రాసు రాష్ట్రంలో ఒక్కొక్క దానికి పదిలక్షల రూపాయల అనుమతించిన మూలధనంతో రెండు పెద్ద కంపెనీలు ప్రారంభించారు. వీటిలో ఒకటి రసాయనాలు చిల్లరగా అమ్మడానికి, రెండవది ఇతర వ్యాపారాలకు పెట్టుబడి పెట్టడానికీఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ రంగంలో ఒక్కొక్క దానికి రు. 6 లక్షల అనుమతించిన పెట్టుబడితో రెండు పెద్ద కంపెనీలు ప్రారంభమైనాయి. వాటిలో ఒకటి ముడి ఇనుముకొరకు అన్వేషించడానికీ, ఖనిజాన్ని సంపాదించడానికి, రెండవది చిన్న తరహా పరిశ్రమలకు పెట్టుబడి పెట్టి వాటిని అభివృద్ధి చేయడానికి ఏర్పడ్డాయి. ఒక విదేశీ కంపెనీ పేరుతోపాటు దాని ఆస్తులను కూడా స్వాధీనపరచుకుని ఆ కంపెనీ వ్యాపారం తాము కొనసాగించే నిమిత్తము కేరళలో రు. 50 లక్షల అనుమతించిన పెట్టుబడితో ఒక పెద్ద కంపెనీ ప్రారంభించబడింది.

ఈమూడు నెలలలోనూ, 89 కంపెనీలు పనిచెయ్యడం మానివేసినందున రిజిస్టరునుంచి వాటిపేర్లను కొట్టివేశారు. వీటి తాలూకు చెల్లించిన మూలధనం రు. 8.31 లక్షలు. ఇవికాక 19కంపెనీలు లిక్విడేటు చేయబడ్డాయి. వీటి తాలూకు చెల్లించిన మూలధనం రు. 11.24 లక్షలు.

ఈ మూడు నెలలలోనూ యీ మండలంలో కొన్ని కంపెనీలపైనా, వాటికి చెందిన ఆఫీసర్లపైనా మొత్తం 101 కేసులు పెట్టారు. వీటిల్లో చాలా మట్టుకు సాధారణ వార్షిక సమావేశం జరపనందునా చట్టరీత్యాకోరబడిన ఆయవ్యయ పత్రాలను వార్షిక నివేదికలను దాఖలు చేయనందుకూ పెట్టినవే.

మొత్తం 168 కేసులు పరిష్కరించారు. వీటిలో 147 కేసులలో నిందితులకు శిక్షపడింది. 8 కేసులలో నిందితులు నేరం చేయలేదని తీర్పుచెప్పడం జరిగింది. 1 కేసుఉపసంహరించుకున్నారు. 4 కేసులలో క్రిమినల్ ప్రొసీజరు కోడు 249 వ సెక్షను క్రింద న్యాయశాస్త్ర సంబంధమైన చర్యలు నిలిపివేశారు.

మొత్తం రు. 21802.50లు మేరకు జరిమానాలు విధించారు. ఈ సమీక్షకాలంలో ఒకవిదేశీ కంపెనీ మద్రాసు రాష్ట్రం నుండి కార్యస్థానాన్ని ఎత్తివేసింది. ——

ప్రపంచ వైద్యుల సమ్మేళనం

భారత దేశంలో జరుపాలని అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 5
1962 లో ప్రపంచ వైద్యుల సమ్మేళనం భారత దేశంలో జరుపవలసిందని అభ్యర్థిస్తూ భారత దేశీయ వైద్యుల సంఘ మహాసభలో మొన్న ఒక సూచన చేయబడింది. ఈ ప్రతిపాదనను డా. సుబ్బారెడ్డి మహాసభలో ప్రవేశపెట్టారు.

దేశీయ వైద్య అంతర్భాగాలైన ఆయుర్వేద, యునానీ వైద్యవృత్తులకు సంబంధించిన పట్టములిచ్చే విశ్వవిద్యాలయాలు దేశంలో లేవని పేర్కొంటూ భారత దేశీయ వైద్య విధానమునకు చెందిన విద్యకు స్థానము కల్పించుటకు అనువైన యేర్పాట్లు చేయవలసిందని భారత ప్రభుత్వానికి సిఫార్సుచేస్తూ సమ్మేళనంలో తీర్మానించబడింది. ఆయుర్వేద వైద్య పట్టభద్రులు నవీన వైద్యమునకు చెందిన ఉన్నత విద్య నభ్యసించుటకు తగిన అవకాశాలు కల్పించవలసిందని తీర్మానంలో కోరబడినది.

ప్రీ-ఆయుర్వేద- యునానీ కోర్సులను దేశీయ వైద్య కళాశాలలో యేర్పాటు చేయవలసిందని విశ్వవిద్యాలయాలకు సూచించవలసిందని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ సమ్మేళనంలో మరో తీర్మానం చేయబడినది.

సంఘంలోని అన్ని వర్గాలుసమానముగా అభివృద్ధిచెందాలి

అదే ప్రభుత్వోద్దేశమని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 5
సంఘములోని అన్నివర్గాలు సమానముగా అభివృద్ధిచెందాలనునదే ప్రభుత్వోద్దేశమని, పారిశ్రామికంగా అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం తీసుకొనుచున్న చర్యలు ప్రజల ఆర్థికాభ్యున్నతికి దోహదం చేయగలవని మొన్న రాత్రి చంచల్‌గూడలో ఇమామె అఖరుజ్జమా సమావేశాన్నారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు.

పెడ్యూల్డు కులాలకు, కొండజాతులవారికి, యితర వెనుకబడిన తరగతులకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలు ఒనగూర్చినా అన్ని వర్గాలు సమానముగా అభివృద్ధి చెందాలనే ప్రభుత్వం కాంక్షిస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా చేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు.

నగరములో నిరుద్యోగమును తగ్గించుటకు లఘుపరిశ్రమలు ప్రారంభించ ప్రభుత్వం సంకల్పించిందని, గత సంవత్సరము యిందుకై రు. 10 లక్షలు మంజూరు చేయబడినవని, వర్తమాన ఆర్థిక సంవత్సరములోకూడ గొప్ప మొత్తమే కేటాయించబడిందని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పరిశ్రమల స్థాపనకు జరుగుచున్న కృషివల్ల ఆర్థికాభ్యున్నతి సాధ్యమవుతుందని, లఘు పరిశ్రమలమంత్రి చంచల్‌గూడ, ముషీరాబాదులలో లఘు పరిశ్రమలను స్థాపించు విషయమయి పరిశీలించగలరని ముఖ్యమంత్రి చెప్పారు.

70 సంవత్సరాలకు పైబడి కష్టించి ఆర్జించుకోలేనట్టి వారికి వృద్ధాప్య భృతినిచ్చుటకు ప్రభుత్వం ఒక గొప్ప మొత్తాన్నే ప్రత్యేకించిందని ఆయన తెల్పారు.

శ్రీ కొండాలక్ష్మణ్ ప్రసంగం

సభకధ్యక్షత వహించిన లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉపన్యసిస్తూ చంచల్ గూడ వంటి ప్రాంతవాసులు తమ శక్తిసంపదలను కూడగట్టుకొని పారిశ్రామిక విభాగాలను స్థాపించుటకు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వంపిలైన సహాయం చేయగలదని ఆయన హామీ యిచ్చారు. ధనికులు యిట్టిపారిశ్రామిక పథకాలకు పెట్టుబడి పెట్టిన నిరుద్యోగులకు ఉద్యోగం లభించుటేకాక పెట్టుబడిదారులకు లాభాబకూడ లభిస్తాయని మంత్రి సూచించారు.

చంచల్ గూడలాంటిప్రాంతాలలో పారిశ్రామిక విభాగాలను స్థాపించాలని, మహా దివియ వర్గానికి చెందిన విద్యార్థులకు ఉచిత వేతనాలివ్వాలని, ఇమాం ఆఖరుజ్జమా జన్మదినాన్ని సెలవుగా ప్రకటించాలని, యీ సమావేశం తీర్మానించింది. వరకట్నము, తదితర సాంఘికదురలవాట్లను ప్రజలు విడనాడాలని మహాదివియ వర్గాన్ని ప్రత్యేకముగా కోరుట జరిగింది.

తీర్మానాన్ని సమర్థిస్తూ శ్రీయుతులునియామతుల్లాఖాన్ సూఫి, అరిఫ్ నిజామి, సయ్యదుఖుందమీర్, మున వ్వరి ప్రసంగించారు. డా॥ హెచ్. సయ్యదు అలి ఆహ్వానసంఘాధ్యక్షులు స్వాగతం చెప్పారు. శ్రీసూఫి ధన్యవాదాలర్పించారు. శ్రీమతి సంజీవయ్య బహుమతుల ప్రదానం చేసింది. ——

స్టాలినాబాదులో "కుమార సంభవం" నాటక ప్రదర్శనం

స్టాలినాబాద్, జూన్ 5
భారతీయ కళా కేంద్ర బృందం ఇక్కడ "కుమార సంభవం" నృత్యనాటకాన్ని ప్రదర్శించింది;

స్టాలినాబాద్ పౌరులు భారతీయ అతిథులకు సుస్వాగతమిచ్చారు; తి భావంతులయిన ప్రజల అద్భుతక నుఎంతో ప్రశంసించారు

ఈబృందం ఈనగరానికి రావడానికి కొద్దిరోజులముందే యీప్రదర్శనానికి టిక్కట్లన్నీ అయిపోయాయి.

ఈ ప్రదర్శనం టెలివిజన్‌లో ప్రసారం చేయబడింది.

కేరళ శాసనసభాపతిత్వం

ముస్లింలీగ్ ఎన్నుకోబడుట

తిరువనంతపురం, జూన్ 5
కేరళ ముస్లింలీగ్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు సి. హెచ్. మహ్మద్ కోయా కేరళ శాసనసభా స్పీకర్‌గా ముస్లింలీగ్ అభ్యర్థి ఎన్నుకోబడగలడన్న తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

మహారాష్ట్రలో కాంగ్రెసు ఓడిన స్థానాలు

పోటీచేయ 4 వందల కాంగ్రెసు వాదుల సంసిద్ధత

బొంబాయి, జూన్ 5
క్రితం ఎన్నికలలో మహారాష్ట్రమందు కాంగ్రెసు ఓడిపోయిన మూడు నియోజక వర్గాలనుండి కాంగ్రెసు టికెట్‌పై ఈతడవ పోటీ జేయుటకు ఇప్పటివరకు నాల్గువందల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ దరఖాస్తులలో 25 పార్లమెంటరీ స్థానాలకు పెట్టుకున్నవి. ——

అస్సాంభాషా వివాదం

అస్సాం ముఖ్యమంత్రి ప్రభృతులతో కేంద్ర హోంమంత్రి సంప్రదింపులు

షిల్లాంగ్, జూన్ 5
భాషా వివాదంపై షిల్లాంగ్ వాయకులతో రెండు రోజులపాటు సంప్రదించి కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దుర్

జన్మాంతం లివర్‌కూల్
పిల్లల లివర్, స్లీప్‌లెస్ వ్యాధులకు

ప్రతినెల పర్యటన కార్యక్రమం

మా ఖాతాదారుల సౌకర్యము మరియు లాభము కొరకు, దిగువ పేర్కొనబడిన ప్రదేశములలో వాటికి ఎదురుగా నుదాహరించిన తేదీల ప్రకారము ప్రతినెల మా డాక్టర్‌ను సంప్రదించవచ్చును.

ప్రదేశము	తేది	సమయము	అడ్రసు
సికింద్రాబాద్	8	ఉ॥ 9-0 నుండి 12-0 సా॥ 3-0 ,, 5-0	తాజ్‌మహాల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైద్రాబాద్	9&26	ఉ॥ 9-0 ,, 12-0 మరియు సా॥ 3-0 నుండి 5-0	న్యూ తాజ్ మహాల్ హోటల్, (లాడ్జింగ్ సెక్షన్) పూర్వపు ఇండియా కాఫీహౌస్, సుల్తాన్ బజార్.

జమ్మి వెంకట రమణయ్య & సన్స్, మద్రాసు-4.

బ్రాంచీలు:
17/283, హిందీవీధి గాంధీనగర్, బకింగ్‌హామ్‌పేట (P.O.) విజయవాడ-2.
ఓరుగంటి వారివీధి, విజయనగరం సిటీ.

4 వ సంయుక్త వారం!
వినస్ పిక్చర్స్:
నజ్‌రానా

తా: రాజ్‌కపూర్, వైజయంతిమాల
ఉషాకిరణ్, అగా.

జమ్‌ఖుద్ మహల్
రోజూ 12-30, 4-00, 9-30 గం॥
నిరాదంగా
అజంతా
సికింద్రాబాద్.
ఆటలు: 6-00, 9-45
మరియు
న్యూమదన్ విజయ
గుల్బర్గా. లాతూర్
రాజరాజేశ్వరి-వరంగల్.
—మూవీస్ ప్రయివేట్ లి.

పోయిన యౌవనము
మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్ఛను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.
సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు
కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

9వ సంయుక్త వారం!
డి. బి. ఎస్
పెండ్లి పిలుపు
తా॥ ఎన్.టి. రామారావు,
దేవిక, గిరిజ, రేలంగి,
సి. ఎస్. ఆర్.
సెలెక్టు జగత్
బొల్లారం. హైదరాబాద్.
2-30, 6-0, 9-30. 6-00, 9-30.
వెంకటలక్ష్మి- వరంగల్
—పూర్ణా విడుదల.

భారతాధ్యక్షుని బహుమతి పొందిన ఉత్తమ హిందీ చిత్రం
నూతనముగా 8,000 అడుగుల వార్తా ఫిలిమ్ చూపబడుచున్నది.
"ఐ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"
కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

విజయవంతమైన 44 వ వారం!
ప్యాలెస్ హైద్రాబాదు.
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥
మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.
(Bahar) —శ్రీమతి నీ విడుదల.

అందమైన ... వారం!
ఫిల్మ్ రూపు నీడ:
ఆస్కాపంచి
తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్‌మెహర.
అశోక్ లిబర్టీ మనోహర్
హైద్రాబాద్. బషీర్‌బాగ్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
ఆటల సమయములలో హెచ్చుతరగనులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

★ ఆకాశవాణి ★

హైద్రాబాదు-ఎ

బుధవారం, జూన్ 7

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 రవీంద్ర సంగీత్, 7-00 తె-వా, 7-15 ఐ. చెల్లాయి 7-45 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం- వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం, 1-30 మా టేటి: సితార్ 1-50 తె-వా, 2-00 మా టేటి: సితార్ 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 రూపకము (హిందీ). 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామ సంగీతం 7-45 క్రీడా సమీక్ష 7-55 విరామ సంగీతం, 8-00 ధనం మాకొద్దా? నాటిక రచన: సత్యాశంకరమంచి 8-30 మా టేటి: సితార్ 8-45 శాస్త్రీయ సంగీత్, 9-00 ఆం-వా, 9-15 ఉ.వా, 9-30 టాగూర్ పై ఆంగ్లంలో ప్రసంగము, 9-45 ఆకాశవాణి 25 యేండ్ల సేవ, 10-15 శాస్త్రీయ సంగీత్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 ఐ.చెల్లాయి. 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 ... (499) కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటకగీతాలు: శతపత్ర సుందరి, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-15 శాస్త్రీయ సంగీత్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, (హైద్రాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం- వా, 8-30 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 దేశభక్తి గీతాలు, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 "రేడియో వార్తావాహిని" (హైద్రాబాద్ నుండి రిలే), 7-40 లలిత సంగీతము: పి. సీత, ఎ. సత్యవతి 8-00 నాటిక (హైద్రాబాద్ నుండి రిలే) 8-30 ఆకాశవాణి వాద్య బృందము, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు సమర్పణ: ఎస్. కృష్ణస్వామి, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: పి. సీత, ఎ. సత్యవతి, 9-30 (ఢిల్లి నుండి రిలే), 9-45 ఆంగ్లంలో 10-15 శాస్త్రీయ సంగీతం, 10-30 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి.

"ప్రహ్లాదుడు" గ్రంథావిష్కరణ

ఉల్లిపాలెం, జూన్ 5

ఇచట శ్రీమన్నారాయణ స్వామి వారి దేవస్థానమున శ్రీ స్వామివారి ఆధ్యక్షతన శ్రీ గోరా గ్రంథమాల వారి "ప్రహ్లాదుడు" అను గ్రంథము ఆవిష్కరించబడినది. దేవస్థాన ధర్మకర్తలలో నొకరును ఈ గ్రంథమాల సంస్థాపకులునగు శ్రీ కె. టి. యల్. నరసింహాచార్యులుగారు సభ ప్రారంభించి గ్రంథమాల కృషిని వివరించారు. శ్రీ ఘట్టి సత్యనారాయణ గారు, సుప్రసిద్ధ విమర్శకులు కవులు నగు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు రచించిన ప్రహ్లాద చరిత్రను ఆవిష్కరించారు. వారు మహాభక్తులగు శతకోపులను నామాంతరము గల నమ్మాళ్వార్ల జయంతి నాడు తామ్రగ్రంథము నావిష్కరించుటకు తమ సుకృతమే కారణమని వక్కాణించారు శ్రీ నరసింహాచార్యులు బాలురకు ఉపయోగించునట్లు తేటతెలుగున వ్రాయబడిన ఈ గ్రంథములోని కొన్ని మట్టాలు సభ్యులకు వినిపించారు. వారు ఈ గ్రంథమునకు విరాళము గొనగిన మాజీ విడు తాలూకా మునుసూరు వాస్తవ్యులకు, రచయితకు ఉచితముగా ముద్రించి యిచ్చిన దేశకవితా మండలి వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

కర్నూలు జిల్లాలో శిస్తు రెమిషన్

హైదరాబాదు, జూన్ 5

కర్నూలు జిల్లా ఆదోని, ఆలూరు, పత్తికొండ తాలూకాలలో అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతిన్న గ్రామాలలో 1370 ఫస్లీ మెట్టభూమిపై శిస్తును క్రింది విధంగా మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు నిచ్చింది.

1. నాలుగణాలు అంతకు తక్కువ పంటన పండిన భూమికి పూర్తిమాఫీ.

2. నాలుగణాలకు పైన, ఆరణాలు అంతకు తక్కువ పంటన పండిన భూమికి సగం మాఫీ.

ఇదే విధంగా ఆ గ్రామాలలో వేరుశనగ, ప్రత్తి తప్ప మిగతా వాణిజ్య పంటలపై కూడా ప్రత్యేక శిస్తును 1370 ఫ. కి ప్రభుత్వం మాఫీ చేసింది.

కర్నూలు జిల్లాలో 1370 ఫస్లీలో వర్షాభావంవల్ల దెబ్బతిన్న గ్రామాలు:-

ఆదోని తాలూకా:- 1. యస్. కొండాపురం. 2. గనేకల్, 3 తారాపురం. 4. చిన్న కడుబూరు, 5. పెద్దన కేరి, 6. సుల్తాన్‌పురం, 7. బల్లేకల్లు. 8. కుప్పగల్, 9. పెసలబండ. 10. తాలేమంచి. 11. ముచిగేరి. 12 బావులదొడ్డి, 13. పీకలబెట్ట, 14 గనిగట్టు, 15. పెద్ద తుంబలం, 16. గౌడగల్, 17. పాండవగల్లు, 18. బసలదొడ్డి, 19 శారదాపురం, 20. చింతకుంట, 21. కలవలగుండు, 22. పెండేకల్లు, 23. చెబ్బనదొడ్డి, 24 నేలకోసిగి, 25. యెరిగేరి, 26. జూమలదిన్నె, 27. బొంపల్లి, 28. బసాపురం, 29. పల్లిపాడు, 30. జంపాపురం, 31. దేవరబెట్ట, 32. ఈరనగల్లు, 33. సజ్జలగుడ్డం, 34. దుడ్డి, 35. చిరతకల్లు, 36, మూగలదొడ్డి, 37. సత్తానూరు, 38. ఆగసనూరు, 39. బి. జొమ్మలాపురం, 40. కందకూరు, 41. శామనదొడ్డి, 42. అరలెబండ, 43. బనవాసి, 44. రాళ్ళదొడ్డి, 45. కాడిమెట్ల, 46. మంచాల. 47. పెద్దకొత్తలికి, 48. చిన్నకొత్తలికి, 49. నందవరం.

ఆలూరు తాలూకా: 1. నగరచేన 2, నేమకల్లు, 3. కుందనగుర్తి, 4. నాంచర్ల, 5. దౌలతాపురం, 6. బెల్దోన, 7. తిమ్మాపురం, 8. రామదుర్గం, 9. కామినహాల్లు. 10. మేడహాల్, 11. సింగాపురం, 12. మల్లిఖార్జునహాల్, 13. బేవినహాల్, 14. ఖాజీపురం, 15. గుమ్మానూరు. 16. సీదారహాల్, 17. దేగలహాల్, 18. కొక్కరచేడు, 19. బంటనహాల్, 20. సాకిబండ, 21. చిప్పగిరి, 22. ఏరూరు, 23. ముద్దనగేరి, 24. మొలగవేలి, 25. హులేబీడు, 26. ఆలూరు, 27. అరికేర, 28. బిలేహాల్, 29. తాలుగోట, 30. విరుపాపారం, 31. కురులేహల్లి, 32. హూహార్వి, 33. కుడివెల్చి 34. మేచనూరు, 35. హార్దగేరి, 36. హతిబెలగల్, 37. హేబాళితము, 38 నారాయణి, 39. చింతకుంట, 40. బళ్ళూరు, 41. నిట్రవట్టి, 42 బావూరం, 43. వండవగాలి, 44. గజ్జేహళ్ళి, 45. సమ్మటగేరి, 46. కేగిలతేట, 47. ముద్దతమగి, 43. హేలగుడ, 49. నరగకన్వి, 50. హెన్నూరు, 51. మర్లమడికి.

పత్తికొండ తాలూకా: 1. కడమకుంట్ల, 2. ముక్కెళ్ళ, 3. నల్లచెలిమల 4. బి. అగ్రహారం, 5. పెండేకల్లు, 6. పత్తికొండ, 7. ఈరనబండ: 8. ఎర్రబండు, 9. తిప్పానూరు, 10. అలవాల, 11. గోనెగొండ్ల, 12. కులుమల, 13. పెద్ద మరివీడు, 14. పెద్ద వేలటూరు.

ముస్లిం వక్ఫ్‌బోర్డు నిర్ణయాలు

హైద్రాబాద్, జూన్ 5

ముస్లిం వక్ఫ్‌బోర్డు ఆంధ్రప్రదేశ్ ముస్లిం మత, ఆర్థిక, సాంఘికసంక్షేమానికై పెక్కు ప్రతిపాదనలనుగూర్చి పొందించుటలో నిమగ్నమైయున్నది.

ఆంధ్రప్రదేశ్ అంతటికి యీమధ్యే ఒకే ముస్లింవక్ఫ్‌బోర్డు యేర్పాటైంది గతవారం మతవిషయక, కార్యనిర్వాహక వర్గ ఉపసంఘాలు సమావేశమై పెక్కు ప్రతిపాదనలను పరిశీలించినవి. పేద ముస్లిం విద్యార్థులకు సౌకర్యాలు కలిగించే నిమిత్తం పూర్ ఫండ్‌ను ప్రారంభించుటకు మతవిషయక ఉపసంఘం నిర్ణయించింది. వక్ఫ్‌బోర్డు కార్యాలయాల్లో అర్హతగలవారిని నియమించుటకు, కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయునట్లు అవసరమగు పర్యవేక్షణ జరుపుటకు, వక్ఫ్‌బోర్డు కార్యాలయింలో ఒక కంప్లేయింట్ నాక్స్ నుంచుటకు కార్యనిర్వాహకవర్గం నిర్ణయించింది.

సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తుకు భారతీయ శాస్త్రవేత్త ఎన్నిక

మాస్కో, జూన్ 5

సోవియట్ వైద్యశాస్త్రపరిషత్తుకు పరుగురు విదేశశాస్త్రజ్ఞులు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. వీరిలో జెకోస్లావేకియా, రుమేనియా, చైనా, వార్సా, లండన్, అమెరికాలకు చెందిన శాస్త్రజ్ఞులూ, ప్రసిద్ధ భారతీయ వైద్యశాస్త్రవేత్త డాక్టర్ ఖగోల్కర్ పున్నారు.

గతవారంలో ఇక్కడ సమావేశమైన పరిషత్తు 15వ సమావేశంలో యీ ఎన్నికలు జరిగాయి. ఈ పరిషత్తుకు దేశంలోని 51 మంది ... శాస్త్రజ్ఞులు ఎన్నుకోబడ్డారు (ఆర్థ్)

జోమో కెన్యాటా రెండవ భగవంతుడు

30 వేల ఆఫ్రికన్‌ల ప్రకటన

నైరోబి, జూన్ 5

ఇక్కడ ముప్పదివేలమంది ఆఫ్రికన్‌లు సమావేశమై తమ రెండవ భగవంతుడు జోమో కెన్యాటా అని ప్రకటించారు ఈ సమావేశానికి 24 గంటల ముందు పోర్టు హాలులో 6 వేల ఆఫ్రికన్‌లు సమావేశమై కెన్యయా యేర్పడిన ఏ ప్రభుత్వాన్ని గూడా తాము గుర్తించేదిలేదని స్పష్టం చేశారు.

సమాజ వికాసంలో పరిశోధన

కొత్త రంగాలలో కేంద్ర సంస్థ కృషి

న్యూఢిల్లీ, జూన్ 5

శిక్షణ తరగతులు నిర్వహించడానికి ప్రారంభించిన కేంద్ర సమాజ వికాస సంస్థ కొత్త రంగాలలో పరిశోధనలు జరిపిందనీ, జాతీయ సమాజ వికాస సంస్థగా అది ఎంతో అభివృద్ధి చెందగల అవకాశాలు ఉన్నయనీ ఆ సంస్థ తాలూకు 1960 వ సంవత్సరపు వార్షిక నివేదిక తెలుపుతున్నది. శిక్షణ తరగతులలో అనేక తరహాల సిబ్బంది పాల్గొన్నారనీ, ఉపన్యాసాలను తగ్గించి చర్చలు గోష్ఠులసంఖ్య పెంచారనీనివేదికలో చెల్లడించబడింది.

1960 లో 6 శిక్షణ తరగతులు నిర్వహించబడినాయి. 96 మంది పరిపాలనా నిర్వాహకులు, 32 మంది సాంకేతికాధికారులు, 67 మంది అనధికారులు హాజరైనారు. 1960 లో కొంతమంది బ్లాకు అభివృద్ధి అధికారులను ప్రధాన్‌లను కూడా ఎన్నికచేసి శిక్షణ తరగతులకు పిలిపించారు. శిక్షణ తరగతులలో భాగంగా సంస్థ స్వయంగాగాని దాని తరపునగాని పరిశోధనలను నిర్వహించడంజరిగింది.

సమాజ వికాస కార్యక్రమ నిర్వహణ కోసం కార్యకర్తలను తర్ఫీదు చేసే సంస్థలకు అవసరమైన సాంకేతిక సలహా సహాయాలను కేంద్ర సంస్థ అందజేస్తుంది.

సమాజ వికాస సమాచార కార్యాలయం కూడా యీ సంవత్సరంలో రూపుదాల్చింది. త్వరలోనే సమాజ వికాస బోధనా సంస్థ కూడా యీ సంస్థలో కలిసిపోతుంది. అంతేకాక సమాజ వికాసంలో ఉన్నత శిక్షణకు సంబంధించిన బాధ్యత అంతా యీ సంస్థ అనతికాలంలో స్వీకరించనున్నది.

పాఠశాల ఉపాధ్యాయుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు

హైదరాబాదు, జూన్ 5

దేశములో వికలాంగుల విద్యా సంస్థలతో సహా ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో పని చేసే అధ్యాపకుల విశేష సేవా పరిగణన దృష్ట్యా, ప్రతిభ ప్రదర్శించిన వారి పిల్లలకు విద్యనభ్యసించడానికి కేంద్ర ప్రభుత్వము సహాయము చేయదలచింది. తదనుగుణంగా అటువంటి అధ్యాపకుల సంతానము ఉన్నత విద్య బడయటానికి స్కాలర్ షిప్పులను మంజూరు చేసే పథకము ఒకటి తృతీయ ప్రణాళికలో చేర్పటం జరిగింది. ఈ స్కాలర్ షిప్పులు ఏటా పాఠశాల వదిలే పరీక్షల ఫలితాల నాధారంగా మంజూర్ చేస్తారు.

తృతీయ ప్రణాళికా కాలములో ఒక్కొక్క సంవత్సరానికి ప్రాథమిక, సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుల పిల్లలకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 42 స్కాలర్ షిప్పులు కేటాయించబడినవి.

ప్రాథమిక, సెకండరీ (మాధ్యమిక పాఠశాలతో సహా పాఠశాలల్లోనూ, వికలాంగుల విద్యా సంస్థల్లోనూ పని చేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలు ఈ సంవత్సరము జరిపిన మెట్రిక్ లేక హెచ్. యస్. సి లేక యస్. యస్. యల్. సి. లేదా దానితో సమానమయిన పరీక్షలో ప్రథమ శ్రేణిలో (ప్రథమ శ్రేణి ఇవ్వనిచోట మొత్తము మార్కులలో 60 శాతముతో) ఉత్తీర్ణులయిన వారు దరఖాస్తులు పంపుకోడానికి అర్హులు. ఇంతకు ముందు సంవత్సరము జరిగిన పరీక్షలకు హాజరయిన వారు అనర్హులు.

దరఖాస్తులు పెట్టుకున్న వారిలో ఎవరు ఎక్కువ శాతము మార్కులు సంపాదించుతారో ఆ ప్రతిభ క్రమము ప్రకారమే స్కాలర్ షిప్పులను కేంద్ర ప్రభుత్వము మంజూరు చేస్తుంది.

1961-62 విద్యా సంవత్సరములో మంజూరు చేయడానికి దరఖాస్తులు ఇప్పుడు కోరబడుతున్నవి. దీనికి సంబంధించిన వివరాలు, పరకటలు, ఖాళీ దరఖాస్తు ఫారాలు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయము నుండి పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు అభ్యర్థి ఫలితము ప్రకటించిన 30 రోజులలోగా విద్యాశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదుకు అందేటట్లుగా పంపాలి.

= పాణిబస్సు వాసవారాలు. =

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జూన్ 5
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంకే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	57-00 61-00
గుజ్జులు ,,	61 00 63-00
నెం॥ 19 నెంబర్లు	59-00 63-00
దొడ్డు బియ్యం	54-50 56-50
గర్కలు	53-50 55-00
సానకరాంలు	61-00 63-00
బంగారు తీగెలు	63.50 65.00
గొట్టె బియ్యం	51-00 53.00
34 నెంబర్లు	63-50 66-00
ఎస్. కె. జి. బియ్యం	63-00 64-50
కొత్త సాంబల్లు	67-00 73-50
పాతసాంబల్లు	68-00 76-00
కుసుమబియ్యం	60-00 61-50
పచ్చ జొన్నలు	85-00 86-50
చట్టి జొన్నలు	83-00 86-00
తెల్ల జొన్నలు	38-00 41-00
పసుపు	112-00 119-00
కందులు పెద్దవి	43-50 45-50
కందులు చిన్నవి	38.00 40-50
మినుములు	55-00 59.25
సెనగలు	45-50 47-50
పెసలు	53.00 58-00
పులవలు	85-50 86-00
బెల్లం	24-00 43-00
మిరపకాయలు	100-00 150-00
చింతపండు	70-00 95-00
పుల్లిగడ్డ	15 00 19-12
యెల్లిగడ్డ	51-00 60-00
తెల్ల నువ్వులు	180-00 150-00
ఆముదాలు	65-00 66-00
దనియాలు	85.00 93-00
కుసుమలు	49-50 53-50
యిలాతిపల్కు పెద్దది	116-00 120-00
యిలాతిపల్కు సం॥ 18	82-00 90-00
బన్‌సిగోధుమలు	52-00 56-00
శర్బతి గోధుమలు	45-00 51-00
పత్తిగింజలు	30-00 33-00
కందిపప్పు పెద్దది	59-00 60-00
కందిపప్పు చిన్నది	53-00 54-00
సెనగపప్పు	49-00 56-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	73-00 78-00
పల్కునూనె 10 కిలో	21-50 21-62
కల్నిపిండి	25-25 26-50
అనుములు	34-00 4 -40

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

సి. ఐ. బి. బాకుల విక్రయం

సరసమైన రేట్లకు జరగాలని ముఖ్యమంత్రికి అభ్యర్థన

హైదరాబాదు, జూన్ 5

హైదరాబాదు నగరంలోని సి. ఐ. బి. బ్లాకులను సరసమైన రేట్లకు విక్రయించాలని సి. ఐ. బి. కిరాయదారుల కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ అబుయూసఫ్ ఎమ్ ఎల్. సి. యితర సభ్యులు నిన్న ముఖ్యమంత్రిని కలిసి ఒక నివేదిక సమర్పించారు.

హైదరాబాదు హౌసింగ్ బోర్డు సి. ఐ. బి. బ్లాకుల విక్రయ విషయముపై యీ మధ్య ప్రకటించింది. కాని టికి అసలు ఖర్చును బట్టి కాక ప్రస్తుత వెనుకటి వెల నిర్ణయించి నందు ... కొందరు అభ్యంతరము దెపారు. నిర్మింపబడిన 5,500 గృహాలలో 150 గృహాలు అసలు వెలకు విక్రయించబడినవి.

కోహిర్‌లో స్వతంత్ర పార్టీ సమావేశం

కోహిర్, జూన్ 5

జహీరాబాదు తాలూకా కోహిర్ టౌన్‌లో జూన్ 3 వ తేదీన స్వతంత్ర పార్టీ ఆధ్వర్యమున ఒక సమావేశము జరిగింది. సమావేశమునకు మెదక్ జిల్లా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు దేశ్‌పాండే అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. నారాయణరెడ్డి, హైదరాబాదు స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఐ. ఎల్. ఎన్. శాస్త్రి పార్టీ లక్ష్యాలను వివరిస్తూ యీ సమావేశములో ప్రసంగించారు.

అరుంధతీ మహాసభాధ్యక్షురాలుగా శ్రీమతి సదాలక్ష్మి ఎన్నిక

హైదరాబాద్, జూన్ 5

అరుంధతీ సహాసభ పునరుద్ధరణకు జూన్ 3వ పర్వసభ్య సమావేశంలో తీర్మానించవైనది. శ్రీ ఎమ్. లక్ష్మయ్య ఎమ్. ఎల్. ఏ. సమావేశమునకధ్యక్షత వహించారు. అరుంధతీ మహాసభాధ్యక్షురాలుగా శాసనసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సదాలక్ష్మి పేరు ప్రతిపాదింపబడి అంగీకరింపబడింది. కార్యనిర్వాహకవర్గం నేర్పాటు చేయుటకు శ్రీమతి సదాలక్ష్మికి సంపూర్ణాధికార మీయబడింది.

ప్రకటన

నల్లగొండ :: జిల్లా పరిషత్తు

నల్లగొండ జిల్లా పరిషత్తు గ్రామ సేవకుల మరియు ఉపాధ్యాయుల ఎన్నిక

దరఖాస్తులు కావలెను

నల్లగొండ జిల్లా పరిషత్తు నుండి గ్రామ సేవకుల వి. యల్. డబ్ల్యు. లను ఎన్నుకొని శిక్షణకు పంపించుటకున్ను, జిల్లా పరిషత్తు మరియు పంచాయతీ సమితుల అధీనములోనున్న ఎంపికాలలో తాత్కాలికముగా ఉపాధ్యాయుల నియామకమునకు ఎన్నుకొనుటకున్ను, రూరల్ డిస్పెన్సరీలలో వెటర్నరీ అసిస్టెంటులుగా నియామకము చేయుటకు 29-6-1961 తారీఖులోగా దరఖాస్తులు కోరబడు చున్నవి. తగిన అర్హతలు గలవారు దరఖాస్తులను యీ క్రింద చూపబడిన నమూనాలో, కార్యదర్శి, జిల్లా పరిషత్తు, నల్లగొండ గారికి, తపాలా ద్వారగాని, లేక స్వయముగా గాని సమర్పించుకొనవలయును. అభ్యర్థులు విలిచినప్పుడు తమ స్వంత ఖర్చులతో నిర్ణయించిన తేదీన, నిర్ణయించిన స్థలమున, నల్లగొండ జిల్లా సెలక్షన్ కమిటీ ఎదుట ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

గ్రామ సేవకులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులు ప్రభుత్వము వారిచే నియమించబడిన గ్రామ సేవకుల శిక్షణ శిబిరములో 24 నెలలు శిక్షణ పొందవలయును. శిక్షణ కాలములో నెల 13 రు. 40 ల యిచ్చెదరు. శిక్షణలో ఉత్తీర్ణులయిన వారు మాత్రమే గ్రామసేవకులుగా నియమింపబడుదురు. గ్రామసేవకులుగా నియమింపబడినవారు మామూలు అలవెన్సులేగాక, నెల 13 రు. 50-3-92-4-120 స్కేలు గల జీతము పొందెదరు.

అర్హతలు: హెచ్. యస్. సి. గాని లేక అందుకు సమమైన పరీక్ష యందు ఉత్తీర్ణులయి కాలేజీ కోర్సుకు అర్హత పున్నవారు గాని ఆంధ్ర ప్రదేశ్ సర్వీసు కమిషన్ వారి మినిస్టీరియల్ సర్వీసు పరీక్షకు కావలసిన కనీస విద్యార్హతలున్నవారు. 1-8-1961 నాటికి వయస్సు 18 సంవత్సరములలోపు గాని 30 సంవత్సరములకు మించిగాని యుండనివారు గ్రామసేవకులుగా వి యల్. డబ్ల్యు. దరఖాస్తులు పెట్టుకొన వచ్చును.

ఉపాధ్యాయులుగా ఎన్నుకొనబడిన వారు ఖాళీలు ఏర్పడినప్పుడు తాత్కాలికముగా ఉద్యోగమునకు రు. 30 ల వేతనము రు. 30 ల అలవెన్సుపై నిర్ణయింపబడుదురు.

అర్హతలు: హెచ్: యస్. సి. గాని లేక అందుకు సమమయిన పరీక్ష యందు ఉత్తీర్ణులయి 1-8-1961 నాటికి 18 సం॥ లోపు గాని, 30 సం॥ లకు మించనివారు మాత్రమే ఉపాధ్యాయుల ఎన్నిక కొరకు దరఖాస్తులను పెట్టుకొనవలెను.

వెటర్నరీ అసిస్టెంటులుగా ఎన్నుకొని రూరల్ డిస్పెన్సరీలలో రు. 50 ఫిక్సెడ్ వేతనముపై నియామకము చేయబడుదురు.

అర్హతలు: ప్రభుత్వము వారిచే గుర్తింపబడిన శిక్షణాలయములో మిడ్ వైఫరీ శిక్షణ పొంది అందు ఉత్తీర్ణతపొందిన పత్రము కలిగి యుండవలెను.

తెలంగాణా ప్రాంతీయులు మాత్రమే దరఖాస్తులను పంపుకొనవలెను

దరఖాస్తు ఫారము

1. దరఖాస్తుదారు పూర్తి పేరు
2. తండ్రి లేక గార్డియను పేరు
   గార్డియను అయినచో బంధుత్వము
3. ప్రస్తుతపు చిరునామా
4. శాశ్వత చిరునామా
5. జనన తేదీ :: స్థలము
6. విద్యార్హతలు:
7. గడచిన 5 సం॥ లలో 1 సం॥ కంటే మించి యున్న స్థలము.
8. ఇది వరకు ఉద్యోగము చేసిన ఎడల పూర్తి వివరము,

అభ్యర్థి చేవ్రాలు

ఇది వరకే ప్రభుత్వోద్యోగములో నున్న వారు గాని లేక స్థానిక సంస్థలలో నున్న వారు గాని తమ దరఖాస్తులను తమ అధికారి ద్వారా పంపవలెను.

అభ్యర్థులు తమ దరఖాస్తులను యీ క్రింది సూతకము చారునకు పంపుతూ కవరు పై భాగమున.....సెలక్షన్ కొరకు దరఖాస్తు అని వ్రాయవలెను. దరఖాస్తులోపాటు యోగ్యతా పత్రం, ముల్కీ కాపీలను అధికారము పొందిన వారిచేత సూతకము చేయించి యీ క్రింద చూపబడిన పద్ధతుకు రుసుములు గవర్నమెంట్ ట్రెజరీలో గాని లేక స్టేట్ బ్యాంకులో గాని, నల్లగొండ జిల్లాపరిషత్తు ఖాతాకు జమ చేయించి, పొందిన చెలానాను పంపవలెను పై విధముగా సూచించిన ప్రకారము గాని దరఖాస్తులు స్వీకరించబడవు.

HEAD OF ACCOUNT

S. Deposits and advances
Part II Deposit not bearing interest
C. Other deposit account.
Deposits of Local fund Zilla Parishad fund Nalgonda

పెడ్యూలు తెగలు, జాతులు, లేక వెనుకబడిన జాతులకు చెందిన వారు సదరు ఫీజు చెల్లించ నక్కరలేదు. కాని సదరు జాతి వివరములు దరఖాస్తులో ఉదహరించుచు, నిదర్శనముగా తహశీల్దారు, అంతకు పైబడిన ఉద్యోగులు శాసనసభ్యులు యిచ్చిన సర్టిఫికెట్టు పంపవలెను. అట్లు కాని దరఖాస్తులు స్వీకరింపబడవు.

పి. యన్. రామస్వామి నాయుడు.
కార్యదర్శి.

స్టేట్ బ్యా

నగర వార్తలు

భూమి తనఖా బ్యాంకు కార్య నిర్వాహక వర్గ సమావేశం

హైదరాబాదు కేంద్రి భూమి తనఖా బ్యాంకు సిబ్బంది సంఘ కార్య నిర్వాహకవర్గ సమావేశము జూన్ 3 న జరిగింది. 10 మాసాల క్రితం సిబ్బంది కోర్కెలతో కూడిన ఒక నివేదన పత్రాన్ని పాలకవర్గానికి సమర్పించినా యింతవరకు ఆలసత్వం వహించినందుకు యీ సమావేశం విచారం వెలిబుచ్చింది. తమసమస్యను శీఘ్రంగా పరిష్కారం చేయించు కొను టకు తగుచర్యలుతీసుకోవాలని కార్య వర్గానికి నిర్ణయించింది. డా॥ రాజ్‌బహద్దర్ గౌడ్ ఎమ్. పి. ప్రత్యేకాహ్వానముపై యీ సమావేశములో పాల్గొన్నారు.

విద్యారాయతీలు

హైదరాబాదు, జూన్ 5

రాజకీయ బాధితుల పిల్లలు, మనుమలు, మనుమరాండ్రి (మరణించిన కొడుకు సంతానం)కు విద్యారాయతీల మంజూరికి సంబంధించి లోగడ ప్రకటించిన పథకాలననుసరించి విద్యా సౌకర్యాల కొరకు దాఖలు చేసెడి దరఖాస్తులతోపాటు, విద్యార్థి లేదా విద్యార్థిని తండ్రి, తల్లి లేదా శాశ్వ, అవ్వ పై పథకాలలోని నిర్వచనం ప్రకారం రాజకీయ బాధితుడు, బాధితురాలు అయినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని నుంచి పొందిన సర్టిఫికెట్టును జతపరచవలెను.

ప్రభుత్వం ఇప్పుడు యీ నిబంధనను సవరించి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునికి మారుగా కార్యదర్శి ఈ సర్టిఫికెట్లను తన సంతకంతో జారీచేయడానికి వీలుకల్పించింది.

రాక పోకలు

దేవాదాయ, ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి జూన్ 8వ తేదీ ఉదయం బయలుదేరి వెళ్లి గుంటూరు, తెనాలి పర్యటిస్తారు.

విద్యా, రవాణా శాఖల మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు జూన్ 8వ తేదీ రాత్రి బయలుదేరి విజయవాడ వెళ్లి అచ్చటినుంచి రాజమండ్రి, కాకినాడలకు వెళ్ళుతారు. జూన్ 12వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

కోరుట్లలో కవిసన్మాన సభ

కోరుట్ల, జూన్ 5

కరీంనగరములిల్లా కోరుట్ల లో మే 21 నాడు శ్రీ అందె వెంకట రాజము కవిగారి సన్మానార్థము భారతీయ గ్రంథాలయ ఆవరణలో శ్రీ కృష్ణమాచార్యులు శతావధానిగారి అధ్యక్షతన సభ జరిగింది. మొదట కవిగారు తాము రచించిన "నవోదయము" అను ఖండకావ్యమునుండి కొన్ని శీర్షికలను వినిపించారు. తరువాత శ్రీ వేంకటాచార్యులు, శ్రీ ఎక్కాల్ దేవిలక్ష్మణ మరియు శ్రీ హన్మంతరావు కవిగారిని ప్రశంసిస్తూ ఉపన్యసించారు. విదవ శ్రీ సి. పత్రికాకర్ గ్రంథాలయ కార్యదర్శి గారు కవిగారు మిత్రబృందము ప్రోగు చేసినవిరాళాలగూర్చినవివరాలు తెలిపివారు. అనంతరము జట్టివిరాళాల ద్వారా ప్రోగైనరు. 1016 గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ ఎ.లక్ష్మణగారు కవిగార్కి సమర్పించారు. తర్వాత సభాధ్యక్షులు కవిగారిని ఆశీర్వదిస్తూ ఉపన్యసించిరి. కార్యదర్శికృతజ్ఞతాభివందనాలతో సభ విజయవంతముగా ముగిసింది.

వరకట్నాలు తీసుకో రాదని నిర్ణయం

చంచల్ గూడాలో జరిగినసభలో

హైద్రాబాద్, జూన్ 5

ఈ మధ్య చంచల్ గూడాలో జరిగిన ఒక బహిరంగసభలో ముగ్గురు అవివాహితులైన యువకులు తమ వివాహకాలంలో వరకట్నం తీసుకో మని ప్రమాణం చేశారు.

నిన్న జరిగిన ఇమాం అబ్రెరుజ్జామా మహాసభలో ముస్లిమతానికి చెందిన మతాదియా తెగకు సంబంధించిన వారిని తదితరులను సంఘ విచ్ఛిత్తికి దోహదంచేసే వివాహకట్నాలను తీసుకోవద్దని కోరుతూ ఒక తీర్మానంచేయబడినది.

మహాసభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ సభలోని ప్రేక్షకులలో వున్న అవివాహితులైన యువకులు ముందుకు వచ్చి తమ వివాహ వేళలందు కట్నాలు తీసుకోమని ప్రమాణంచేయవలసిందన్నారు. ఈ మాట విన్నవెంటనే సభలో వున్న ముగ్గురు యువకులు మైక్రోఫోన్ వద్దకు వచ్చి తాము వివాహం చేసుకొనే సమయంలో కట్నాలతోపాటు యెలాంటి పెండ్లి కానుకలను స్వీకరించమని ప్రమాణం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ మతాదియా తెగకు చెందిన ఇస్లాం మత నాయకుడు ఇమాం అబ్రెరుజ్జామా జన్మదినం రోజును యీ రాష్ట్రంలో సెలవు దినంగా ప్రకటించటం జరుగుతుందని దాని వివరాలు తర్వాత తెలుపబడతాయని వెల్లడించారు.

ఈ మత నాయకుని జన్మదినం నవంబర్ 28 అని తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి కార్మికులకు సమ్మెపిలుపు

హైద్రాబాద్, జూన్ 5

జి॥ మంది ఎన్. ఎమ్. ఆర్. కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించినందుకు నిరసనగా జూన్ 17 నుండి యే రోజైన ఒక రోజు 24 గంటలు సమ్మెజరుపాలని కార్మికులనుకోరుతూ విద్యుచ్ఛక్తిశాఖ కార్మికుల సంఘ కార్యనిర్వాహకవర్గము ఒక తీర్మానం చేసింది. తొలగించబడిన కార్మికులకై పరైన శాశ్వత ఉపాధి కల్పించాలని కూడ తీర్మానంలో యుంది.

సంఘ ప్రధాన కార్యదర్శి ఒకప్రకటనలోనూ ప్రభుత్వశాఖ కార్మికులకు నిన్నటివేయశారగా నుండు రేగాక లొగ్గుకు సంబంధించిన పనిని ఒక ప్రయివేటు గుత్తేదారుకిచ్చి 80 మంది కార్మికుల తొలగింపుకు కారణభూతమైందని, ప్రయివేటు రంగంలోని యీ పనిలో గుత్తా పద్ధతి వవలంబించుట ప్రభుత్వమింతవరకు అనుసరిస్తున్న నిబంధనలకు, విధానాలకు వ్యతిరేకమైనదని అన్నారు.

పి. పి. సి. పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 5

ఏప్రిల్ లో జరిగిన ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రీ-ప్రొఫెషనల్ కోర్సు, బి. యస్. సి. (-నర్సింగ్)- 1. 2, వ్యాయామ విద్యలో డిప్లొమా కోర్సు పరీక్షల ఫలితాలు జూన్ 7 వ తేదీ పత్రికలలో వెలువడుతవి.

భారతదేశంలో వృక్షశాస్త్ర విజ్ఞాన పరిశీలన

ఢిల్లీ, జూన్ 5

భారతదేశంలో వృక్షరాసినిగూర్చి పరిశోధిస్తూ మూడుమాసాలు జరిగిన సోవియట్ భారతీయ వృక్షశాస్త్ర విజ్ఞానయాత్ర సోవియట్ భారతీయ వైజ్ఞానిక సహకారంలో ఒక ముఖ్య ఘట్టం, ఈ యాత్రా బృందంలో ప్రముఖ సోవియట్ భారతీయ శాస్త్రజ్ఞులున్నారు.

ఈ బృందం హిమాలయాలలోనూ అస్సామ్, రాజస్థాన్, దక్షిణ భారత దేశములోనూ పర్యటించి సుమారు 750 జాతుల విత్తనాలు, మొక్కలు సేకరించింది. సోవియటు దేశ శీతోష్ణ స్థితి, తదితర పరిస్థితులలో వీటినిపెంచడం గురించిపరిశోధనలుజరుగుతాయి. ఈ బృందం 6000 జాతులమూలికలను సేకరించింది. సోవియటు వృక్షశాస్త్రజ్ఞులు భారతీయ వృక్షపోషణా కేంద్రాలలో 5 వందల జాతులకు తైగా మొక్కలనుకొన్నారు.

సోవియటు భారతీయ శాస్త్రజ్ఞులు యీరెండు దేశాల బొటానికల్ గార్డెన్సులో సోవియటు భారతీయ స్నేహాధ్యాయనములను నాటడం వల్ల గలిగే ప్రయోజనాన్ని గూర్చి చర్చించారు.

యాత్రనుండి ఈమధ్య ఢిల్లీకి తిరిగి వచ్చిన సోవియటు శాస్త్రజ్ఞులు ఒక పత్రికాగోష్ఠి జరిపారు.

యాత్రా బృందం నాయకుడు డాక్టర్ ఎన్.ఎ. అవ్రోనిన్ శాస్త్రజ్ఞుల బృందం చేసిన పనిని వివరించి, తమకు సుస్వాగతమిచ్చిన భారత వృక్షశాస్త్రజ్ఞుల ప్రతినిధివర్గ మొకటి సోవియటు దేశాన్ని సందర్శించాలని ఆహ్వానించడమయిందని ఆయన అన్నారు.

వీరేశలింగం వర్ధంతి

వేములవాడ, జూన్ 5

మహాపురుషుడు, గద్య కవిబ్రహ్మ కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగంగారి వర్ధంతి మే 27న మాధ్యమిక పాఠశాల ఆవరణలో జరిగెను. సాయంత్రము 8 నుండి 4 వరకు వ్యాసరచన పోటీ, 4 నుండి 5 వరకు ఉపన్యాస పోటీలు నిర్వహింపబడెను. పోటీలలో మాధ్యమిక పాఠశాల విద్యార్థులు మొదలుకొని కాలేజీ విద్యార్థులవరకు పాల్గొనిరి. వ్యాసరచన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమానములు వరుసగా శ్రీయుతులు కె. మురళి, ఎ. కిష్టయ్య ఎ. రవీందర్ ఉపన్యాస పోటీలలో ఎస్. చంద్రమౌళి, ఆర్. కళానిధి.అమర్ నాథ్‌గారలు గెలుపొందిరి. గెలుపొందినవారికి శ్రీ సి. భగవంతరావు (సమితి ప్రసిడెంటు) చేతదాదాపు 20 రూపాయల విలువగల పుస్తకములు ఇవ్వించబడెను.

5 గంటలనుండి 7 గంటలవరకు శ్రీ మధుమృత్యుంజయ శర్మ (విద్వాన్) గారి అధ్యక్షతన సమావేశము జరుపబడెను. శ్రీ వి. పాంబశివశర్మ పంతులుగారు రచించిన పద్యములను శాస్త్రీయముగా పఠించిరి. పంతులుగారి జీవిత విశేషాలను గురించి శ్రీయుతులు జి. శంకరశాస్త్రి, జి. చంద్రమౌళి, సి. చంద్రమౌళి వేదాంతం శాస్త్రివాధం సి. భగవంతరావు, బి, రామచంద్రం గారలు పాల్గొనిరి. తేనీటి విందుతో సమావేశం ముగించబడెను.

7-30 నుండి 9-30వరకు మధురకవి శ్రీ మామిడిపల్లి సాంబయ్యగారిఅధ్యక్షతనకవిసమ్మేళనముజరిగెను సమ్మేళనములో శ్రీయుతులు వేదాంతం శాస్త్రివాధం, సి. చంద్రమౌళి, వి.పాంబశివశర్మ,డి.పోశెట్టి,సి.హెచ్ భాస్కర్ గారలు పాల్గొనిరి. అధ్యక్షులు తాము రచించిన రామాయణ కావ్యమునుండి రసవద్ఘట్టములను వినిపించి శ్రోతలను ఆనందింపజేసిరి. శ్రీ వి. రామచంద్రం ఆహ్వాన సంఘ కార్యదర్శి గారి కృతజ్ఞతాభినందనలతో కార్యక్రమములు ముగించబడెను.

శ్రీ సంజీవరెడ్డి కృష్ణాజిల్లా పర్యటన

బందరు జూన్ 5

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ తిమ్మాబత్తుని లక్ష్మీనరసయ్యగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"కృష్ణాజిల్లాలో శ్రీ సంజీవరెడ్డి గారి పర్యటన కార్యక్రమం ఈ క్రింద ఈయబడినది. విజయవాడ జూన్ 8న ఉదయం 8-30 గంటలకు క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ జూబిలీ హాలులో కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తారు.

గుడివాడలో జూన్ 8 న సాయంత్రము 8-30 గంటలకు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవము జరుపుతారు.

బందరులో జూన్ 8న సాయంత్రం 6 గంటలకు ట్రావెలర్స్ బంగళా నుండి ఊరేగింపు తీయబడి రాత్రి 8 గంటలకు మున్సిపల్ పార్కులో బహిరంగసభగా మారుతుంది.

రాష్ట్రంలో ఎన్నికల ప్రచార ఉద్యమం

త్వరలో ప్రారంభించుటకు కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 5

వచ్చే జనరల్ ఎన్నికలదృష్ట్యా నియోజకవర్గాల మంచి చెడ్డలను పరిశీలించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించుటకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయాన్ని తీసుకొన్నది.

మొన్న జరిగిన రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి శ్రీ పళ్ళంరాజు అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమం అమలుజరుపుటకు రాష్ట్ర కాంగ్రెస్ స్థాయిలో ఎన్నికల ప్రచార సిబ్బందిని యేర్పాటు చేయాలనే ప్రతిపాదన సమావేశంలో చేసిన తీర్మానంలో సూచించబడినది. భువనగిరిలో యీ నెల 19, 20, తేదీలలో జరిగే రాష్ట్ర రాజకీయ మహాసభలను అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలంసంజీవరెడ్డి ప్రారంభిస్తారు కార్యవర్గ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. పళ్ళంరాజు అధ్యక్షత వహిస్తారు.

జూన్ 21 వ తేదీన రాష్ట్ర ప్రణాళికలు సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతన జరిగే ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల మహాసభలను శ్రీ యు. ఎన్. ఢేబర్ ప్రారంభిస్తారు. తర్వాత రాష్ట్ర మహిళా మహాసభకూడ అదేరోజున అక్కడ జరుగుతుంది.

నదీజలాల దినోత్సవం

అఖిలపక్ష కార్యాచరణ సంఘం పర్యటన వివరాలు

విజయవాడ, జూన్ 5

నేడిక్కడ అఖిలపక్ష కార్యాచరణ సంఘం సమావేశమై జూన్ 25 న నదీజలాల దినోత్సవం రాష్ట్రమంతటా జరపాలని తీర్మానించింది. శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం (ప్రజాపార్టీ) శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి (కాం) శ్రీ వై.వి. కృష్ణారావు (రైతుసంఘం) గార్లు జూన్ 25 న హైద్రాబాదు, 26 కరీంనగర్, 27 వరంగల్, 28 ఖమ్మం మెట్టు, 29 సత్తెనపల్లి, 30 ఒంగోలు, జూలై 1 కనిగిరి, 2 నంద్యాల, 3 కర్నూలులలో పర్యటించి బహిరంగ సభలు జరుపుతారు.

రేడియో కార్యక్రమాల్లో మార్పు

హైద్రాబాదు, జూన్ 5

తెలుగు "గ్రామస్థుల రేడియో గోష్ఠి" ప్రసారం జూన్ 6 నుండి సాయంత్రం 6, 15కు బదులు 6-45 7-45 మధ్య ప్రసారంచేయబడుతుంది. ఈ మార్పువల్ల యితర కార్యక్రమాలలోగూడ కొంతమార్పు జరిగింది.

ప్రస్తుతం కన్నడ శ్రోతలకు ప్రతి మంగళవారం సాయంత్రం 6- 15కు చేయబడు ప్రసారం యికపై హైద్రాబాదు ఎ- నుండి ప్రతి శనివారము సాయంత్రము 6-15 గంటలకు జరుగుతుంది. శనివారాల్లో ప్రస్తుతం ప్రసారమగు "నగరవాణి" కార్యక్రమం రేపటినుండి హైద్రాబాదు- ఎపై ప్రతి మంగళవారం సాయంత్రం 6-30 గంటలకు వినవచ్చు. ఇప్పుడు ప్రతి మంగళవారం సాయంత్రం 7-30 గంటలకు ప్రసారమగుచున్న సాహిత్య నందిని కార్యక్రమం హైద్రాబాదు- ఎ, బిలనుండి ఆదేరోజు సాయంత్రము 6-15 గంటలకు ప్రసారం చేయబడును.

హెచ్చరిక

సమస్త జనులకు తెలియచేయడమేమనగా మల్లీలు (దుకాణములు) క్రొత్త నెంబర్ 5-2-871 నుండి 878 వరకు మరియు 5-2-874 నుండి 878 వరకు గలవి. అబ్దుల్లారిసాలా ఉస్మాన్ గంజ్ వెనుక భాగములో నమట్టి కుటుంబముయొక్క ఆస్తికి ముగ్గురు నమట్టి యజమానులు కలరు. ఇంతవరకు పంపకములాలేదు. పై ఆస్తిని వీరు అమ్మదలచు కోలేదు. కాని కేణం మల్లప్ప మరియు సిద్ధిరామప్పగార్లు మందికి దుర్బోధలు చేసి మోసముతో ఆస్తిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నారు. కావున ఎవరైన యీ ఆస్తినికొనే యెడల మేము జరుపు చర్యలకు మాకు అయ్యే నష్టములకు వారే బాధ్యులగుదురు.

ఇట్లు
1. కేణం సంగప్ప తండ్రి పేరు వీరన్న.
2. కేణం రేవప్ప, వ మహానందప్ప తండ్రి కీ॥ శే॥ లోకయ్య.

నివాసము: కోసిగి గ్రామము, జిల్లా మహబూబ్‌నగర్.

బేబీ హెలికాప్టర్

కీవ్, జూన్ 5

200 కిలో గ్రాముల బరువుగల ఒక కొత్త హెలికాప్టర్ ఉక్రెయిన్‌లో డిజైన్ చేయబడింది. దీని పేరు "ఎగిరే మోటారు సైకిలు".

కిరోవోగ్రాడ్‌కు చెందిన ఒకఫిట్టర్ యారోస్లావ్ గషుల్యాక్ యీ చిట్టి హెలికాప్టర్‌ను డిజైన్ చేశాడు. దీని పొడవు 8 మీటర్లు. అది గంటకు 90 కిలో మీటర్ల వేగాన ఎగరగలదు. దీని ప్రొపెల్లరు ఒక మోటారు-సైకిలు ఇంజనువల్ల తిరుగుతుంది.

ఇది ఒక చదరపు మీటర్ స్థలం మీది నుండి బయలు దేరడమూ, అంతే జాగాపై దిగడమూ చేయగలదు. అది ఒక మనిషిని ఎత్తగలదు.

ప్రఖ్యాత వైమానిక డిజైనరు ఒలెగ్ అంటనోవ్ యీ కొత్త హెలికాప్టర్ డిజైన్‌ను ఆమోదించారు.

ట్రుజిలో హంతకుని హత్య

న్యూయార్క్, జూన్ 5

డొమినికన్ రిపబ్లిక్ నియంత ట్రుజిలో హత్యకు కారకుడయిన జనరల్ జువాన్ టామస్ డియాజ్‌ను డొమినికన్ రిపబ్లిక్ సైనికులు కాల్చి చంపారు.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జూన్ 2

బంగారము	189-25
ఆభరణ చీపులు	189-50
సవరన్	95-00
వెండి 100 తు.	282-00
చిల్లర	2-87

బంగ్లా అమ్మకం

రెడ్‌హిల్స్‌లో నీలోఫర్ ఆస్పత్రికి పోవు సికింద్రాబాద్ రోడ్ పైన భాగీగా ఉన్నట్టి నివాసయోగ్యమైనట్టియు, పల్లా, లైట్ మున్నగు సౌకర్యములతో శోభిత మయ్యునట్టి పెద్ద బంగ్లా అమ్మకమునకు గలదు.

సంప్రదించండి:
ఎ. ఎ. ఖాన్
667, అడీకాపూల్
పెట్టు తహసిల్ ఆఫీసు ప్రక్కన
హైద్రాబాద్-4.

నెం. A8/8388/61

ఉద్యోగముల ఖాళీలు

జిల్లా పరిషత్ హైద్రాబాద్ జిల్లా

హైద్రాబాద్ జిల్లా పరిషత్ ప్రాంతములో దిగువ పదవులలో నియామకమునకు, 20-6-1961 సా॥ 5-0 గం. వరకు అందునట్లు దరఖాస్తులు కోరబడు చున్నవి. యోగ్యులైన అభ్యర్థులు ఇంటర్‌వ్యూకు పిలువబడినప్పుడు తమ స్వంత ఖర్చుపైన డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీ సమక్షమున, జిల్లా పరిషత్ కార్యాలయము, హైద్రాబాద్ జిల్లా (6-3-607, వకీల్ మ్యాన్‌షన్స్, సోమాజిగూడ) హైద్రాబాద్‌నందు హాజరు కావలెను. అవసరమయినప్పుడు ఎన్నికైన అభ్యర్థులు నిర్ణీతమైన శిక్షణ పొందుటకు వెళ్ళవలసి యుండును. దరఖాస్తులు తెల్ల కాగితముమీద దిగువ పొందుపరచిన వివరములు కలిగి యుండవలెను.

దరఖాస్తు పెట్టిన పదవి పేరు:-

(1) దరఖాస్తు దారుని పూర్తి పేరు: (పెద్ద అక్షరములలో)
(2) తండ్రి పేరు.
(3) ప్రస్తుతపు అడ్రసు.
(4) శాశ్వత అడ్రసు.
(5) (ఎ) జన్మించిన జిల్లా (బి) పుట్టిన తేదీ, ప్రదేశము.
(6) నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ వర్గాల అభ్యర్థులు.
(7) విద్యా యోగ్యతలు.
(8) పుండేయెడల ప్రాంతీయ భాషా యోగ్యత.
(9) గత 5 సంవత్సరములలో ఒక సంవత్సరమునన్న ఎక్కువ కాలము అభ్యర్థి నివసించి యున్నట్టి అడ్రసు.
(10) చేసివుండే యెడల పూర్వపు ఉద్యోగము యొక్క వివరములు.

కవరుపైన ".....పదవికి దరఖాస్తు" అని వ్రాసి దరఖాస్తులు దిగువ అడ్రసుకు పంపవలెను రుజువుపరచు సర్టిఫికెట్లు సాక్షీలు మరియు పెన్షనరీ మెమోరియల్స్ దరఖాస్తులవెంట జతపరుచ వలెను.

యోగ్యతలు, వయఃపరిమితి, నిబంధనలు, షరతుల వివరములు ప్రతి పదవికి ఎదురుగా పేర్కొనబడినవి:-

తెలుగు ప్రాంతీయ భాషలో కావలసిన యోగ్యతలు కలిగి యుండనట్టి అభ్యర్థులు పుండేయెడల అట్టివారు ఇంటర్వ్యూలు నిలిపివేయబడి ప్రాథమికను సమయములో తెలుగు పరీక్షలో 35 తరగతిలో ప్యాసయి పుండవలెను. సర్వీసులో ప్రవేశించిన తరువాత 3 సంవత్సరముల కాలములోపున నిర్ణీతభాషా పరీక్ష ప్యాస్ కాని యెడల అట్టివారు ఉద్యోగమునుండి నోటీసు నిమిత్తము లేకుండా తీసివేయబడుదురు.

ప్రతి దరఖాస్తుదారు రుసుము రు. 5/- (ఐదు రూపాయలు) హైద్రాబాద్ జిల్లాపరిషత్ పరిధిలోనైన "జిల్లా పరిషత్ ఫండ్, హైద్రాబాద్ జిల్లా" యొక్క డిపాజిట్ అకౌంట్లకు చెల్లించవలెను. పరిస్థితిలోను యీ పైకం వాపసు యివ్వబడదు. రుసుము చెల్లించినట్టి రసీదు దరఖాస్తువెంట జతపరుచ వలెను పై రుసుము ఇండియన్ పోస్టల్ ఆర్డర్ (అన్‌క్రాస్డు) సెక్రెటరీ, జిల్లా పరిషత్, హైద్రాబాద్ వారిపేర జనరల్-పోస్టాఫీసులో చెల్లించవట్లు దరఖాస్తువెంట జతపరచి కూడా పంపవచ్చును.

రుసుము మండియార్డరు ద్వారా లేక తపాలా బిళ్ళలద్వారా లేక మరో పద్ధతిలో చెల్లించే యెడల అట్టిని అంగీకరించబడవు. నిమ్న తరగతులు, కొండజాతులు, వెనుకబడ్డ వర్గాలవారు రుసుము చెల్లించనవసరము లేదు. ఈ వర్గములకు సంబంధించిన అభ్యర్థులకు వయస్సు విషయములో 5 సంవత్సరములు రియాయతి గలదు.

నిమ్నతరగతులు, కొండజాతులు, వెనుకబడ్డ వర్గాలకు సంబంధించిన అభ్యర్థులు తాలూకాకు సంబంధించిన తహసీల్ దార్ నుండి సర్టిఫికెట్ పొంది దరఖాస్తువెంట జతపరుచ వలెను.

ప్రభుత్వ సర్వీసులో (లేక స్థానిక సంస్థలు) ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆఫీసు అధికారి ద్వారా పంపించవలెను. అట్టివారు పై వివరములన్నికూడా పూర్తి చేయవలసి యుండును.

ఈ పదవులు శాశ్వతములు అయితే నిర్వహించబడుచునే యుండును. ఆంధ్ర ప్రదేశ్‌లోని తెలంగాణ జిల్లాలలో (పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రము) 15 సంవత్సరముల నివాసము గలిగిన సర్టిఫికెట్లు జతపరచిన ముల్కీలకు మొదట ప్రాధాన్యము గలదు. సరిపోయినంతమంది ముల్కీలు లభించని సందర్భములో తరువాత ముల్కీలు కానివారిని తీసుకోబడును.

పై వివరములన్నియు పూర్తి చేసి పంపించని దరఖాస్తులు పరిశీలించ బడవు.

వరుస సంఖ్య	పదవి పేరు	వేతనపు స్కేలు	ఖాళీల అంచనా సంఖ్య	వయః పరిమితి	విద్యాయోగ్యతలు
1	2	3	4	5	6
1.	విలేజిలెవెల్ వర్కర్లు	50-120	12	18-25	హెచ్. ఎస్. సి. లేక సమాన పరీక్ష. హెచ్చు యోగ్యతలుగల అభ్యర్థులకు ప్రాధాన్యము.
2.	గ్రామసేవికలు (మహిళలు)	10-120	2	18-35	హెచ్. ఎస్. సి. లేక సమాన పరీక్ష. లేక చేతివృత్తుల శిక్షణ యోగ్యతతో 3 వ ఫారం.
3.	టైపిస్టులు	50-120	4	18 25	I హెచ్. ఎస్. సి. లేక సమానపరీక్ష. II టైప్‌రైటింగ్ సర్టిఫికెట్ (నిమిషానికి 30 పదములు) హెచ్చు యోగ్యతలు, టైప్ రైటింగ్‌లో హెచ్చు స్పీడ్ గలవారికి ప్రాధాన్యము.
4.	(ఎ) ప్రసూతి అసిస్టెంట్సు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు)	50- 85	20	25 సం॥	గుర్తింపబడిన సంస్థనుండి అలోపతి నర్సింగ్‌లో సర్టిఫికెట్ లేక మంత్రసానుల సర్టిఫికెట్ (అలోపతి) కలిగిన వారికు ప్రాధాన్యము.
	(బి) ప్రసూతి అసిస్టెంట్సు (సహాయత గ్రామీణ ఆస్పత్రులకు)	41-65	17	25 సం॥	(ఎ) గుర్తింపబడిన సంస్థలో మంత్రసానుల శిక్షణ పొందినవారు. (బి) మద్రాసు లేక హైద్రాబాద్ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్‌లో రిజిస్టరైనవారు.
		ఇతర యోగ్యతలుగలవారికి రు. 50 లలో నిర్ణయించబడును.			
5.	కాంపౌండర్లు	50-100	9	18-25	(ఎ) హెచ్.ఎస్.సి. లేక సమానపరీక్ష. (బి) కాంపౌండర్ల శిక్షణలో గుర్తింపబడిన సంస్థయొక్క సర్టిఫికెట్.

నోటు:- 1. యెక్కువ ఖాళీలు హైద్రాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతములోగలవు. అట్టి ప్రదేశములలో పని చేయదలచిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పంపవలెను.

ఎమ్. గోపాలకిషన్‌రావు,
కార్యదర్శి, జిలా పరిషత్, హైద్రాబాదు-జిల్లా.

ఆంధ్రప్రదేశ్ అంతటా!

న్యాయముకొఱకు కడుసాధించుటకు కత్తిపట్టిన రైతు యువకుని పాహాపోపేత గాథా చిత్రము

మదార్సు సినిలేబరొటరీ సమర్పించు జూపిటర్స్

కత్తిపట్టిన రైతు
(తెలుగు)

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎమ్. సరోజ & టి. ఎ. మధురం.

దర్శకత్వం: ఎ. ఎస్: ఎ. స్వామి. సంగీతం: పామర్తి.

తేది, థియేటరుకై ఎదురుచూడండి.

—అన్న పూర్ణా విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

గీతా పిక్చర్స్ వారి:

ఋష్యశృంగ

తా: రాజసులోచన, హార్ నాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య కాంతారావు, సూరిబాబు, కె. వి. ఎస్. శర్మ, పేకేటి, గిరిజ, మాలతి.

దర్శకత్వం: ముక్కామల. సంగీతం: టి. వి. రాజు. సంభాషణలు: సముద్రాల (జూనియర్)

ప్రభాత్- హైద్రాబాద్. చిత్రా- సికింద్రాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30.

తదుపరి మార్పు. లక్ష్మి- వరంగల్. —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

గగుర్పాటుకలిగించు సన్నివేశములు, విడ్డూరవంతమైన హాస్యముగల చిత్రము

సిందూర్ ఫిల్మ్స్

ఎవరు దొంగ?

అత్యద్భుతమైన సాహసోపేత గాథ.

తా: బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్.

దర్శకత్వం: ఎమ్. ఎ. తిర్ముగం. సంగీతం: కె. వి. మహాదేవన్.

త్వరలో మీ అభిమాన థియేటర్లలో

(Nima) —ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and published by Narotham Reddy M- A of the Golkonda Publications Ltd at the Golkonda press Hyderabad A-P-